విజయ సింధూరము
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు-ఏలూరు

ఆంధ్ర పత్రిక

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol 34 No. 251 THURSDAY 1st Ja

కాశ్మీరు వివాదను భద్రతామండలికి నివేదింప

పొరుగు మిత్రరాజ్యంపై పాకిస్థాన్ శత్రుచర్యలు జరుపుతున్నదని ఫిర్యాదు

అధినివేశప్రభుత్వచర్య సబబుగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి న్యాయశాస్త్రనిపుణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 30: కాశ్మీరు సమస్యను ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి నివేదింప భారతప్రభుత్వం నిశ్చయించుకొనినట్లు రూఢిగా తెలుస్తున్నది. ఈ రోజు సాయంత్రం ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అధ్యక్షతను జరిగిన అధినివేశ మంత్రివర్గ సమావేశంలో ఈ విషయం నిర్ణయమైనట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

అప్పుడే ఐక్యరాజ్యసమితిలో భారత ప్రభుత్వశాశ్వత ప్రతినిధిగా న్న డా॥ పి. పి పిళ్ళైగారికి ఇందుకు సంబంధించి తీసుకొనవలసిన చర్యలను వివరిస్తూ ఉత్తరువులు వెళ్లినట్లు నమ్మకంగా తెలుస్తున్నది. ఇక్కడ ఉన్న పాకిస్థాన్, తదితర అధినివేశ ప్రభుత్వప్రతినిధులకు భారతప్రభుత్వ నిర్ణయాన్ని సైదేశిక శాఖవారు తెలియజేశారు. పాకిస్థాన్ హైకమిషనర్ డా॥ జహీద్ హుసేన్ రేపు లాహోరు వెళ్లి, అక్కడ రెండురోజులుండి, అక్కడ్నుంచి కరాచిపోయి వారంరోజుల్లో ఇక్కడికి తిరిగివస్తారు.

కాశ్మీరు సమస్యను భద్రతామండలికి నివేదించుటకు భారతప్రభుత్వం చేసిన నిర్ణయం సవ్యంగానూ, పట్టుదలగానూ ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి న్యాయశాస్త్ర ప్రవీణులు అభిప్రాయపడినారని లేక్‌సక్సెస్‌నుండి రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

భారత అధినివేశ ప్రభుత్వం తన్నైతాను ఎలాంటిచర్యతీసుకొనవలసిన అగత్యం ఏర్పడకుండా సాధ్యమైనంత శీఘ్రంగా ఈ సమస్య పరిష్కారం కావడానికి దోహదం ఇచ్చే ఏ ప్రతిపాదనకైనా బలపరచవలసిందిగా బ్రిటిషుప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలోని తమ ప్రతినిధిని ఆదేశింప నున్నట్లు రాయిటరు రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటక్ లండన్‌నుండి వ్రాస్తున్నాడు.

భారత అధినివేశప్రభుత్వం కొంతకాలంగా కాశ్మీరుసమస్యపై బ్రిటిషు ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూఉంది. తమ వాదాన్ని సవివరంగా భారతప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వానికి నివేదించింది. ప్రస్తుతం జమ్మూలోనూ ఇతరత్రానూ, జరుగుతున్న సైనిక చర్యలకు ఈ నిర్ణయంవల్ల ఎలాంటి ఆటంకాలూ కలగవనీ, సైనికచర్యల ఉధృతం చేయడానికి సాదీగా ఈనిర్ణయాన్ని చేయడం అయిందనీ అభిజ్ఞులు భావిస్తున్నారు.

భద్రతామండలికి భారతదేశంచేసే ఫిర్యాదుస్థూలంగా ఈ క్రింది అంశాలకు సంబంధించిఉంటుందని అక్కడఊహిస్తున్నారు. కాశ్మీరు జమ్మూసంస్థానం అధికారదళాలు పత్రం సంతకంచేసి భారత అధినివేశంతో చేరినందున ఆప్రాంతం భారత అధినివేశంలో ఒక భాగమైంది. అట్టి భారత భూభాగంపై దురాక్రమణ జరుపుతున్న దుండగులకు బాహాటంగా సహాయంచేస్తూ ఐక్యరాజ్యసమితి సభ్యరాష్ట్రాలైన పాకిస్థాన్ పొరుగునఉన్న ఒక మిత్రరాజ్యంపై శత్రుచర్యలను సాగిస్తూఉన్నది. భారతదేశంపై దుండగులు జరుపుతున్న సైనికచర్యలకు మూలస్థావరంగా పాకిస్థాను భూభాగ వినియోగాన్ని నిరాకరింపవలసిందిగా పాకిస్థాన్‌ను కోరవలసిన అగత్యం ఏర్పడకుండా సాధ్యమైనంత త్వరలో స్వదేశీయులకు అప్పగించివేయడమే మూలక్యం. కాని అతపూర్వమే ఇండోనీసియా ఫెడరేషన్‌ను స్థాపించవలసిఉన్నది. ఫెడరేషన్ ఏర్పాటుఅయేవరకూ పనిచేయడానికి ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించి ఇండోనీసియా యూనియన్ నిర్మాణానికి మార్గాన్ని సుకరంచెయ్యాలని మా అభిప్రాయం."

డచ్చిరాయబారవర్గం తిరుగు ప్రయాణం

బటేవియా, డిసెంబరు 30: డచ్చి మంత్రులతో కూడుకున్న ప్రభుత్వరాయబారవర్గం వచ్చే ఆదివారంనాడు హాలెండుకు తిరిగి వస్తారని తెలుస్తున్నది. సంస్థానాధీశులు సంప్రదించి డచ్చిహాల్లమెంటులో అధికారరీత్యా త్వరలోనే ప్రకటన జరుగవచ్చును.

కథియవార్ సంస్థానాల భవిష్యత్తు

పటేల్‌తో నవనగర్ జాంసాహెబ్ సమాలోచన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 29: నవనగర్ జాంసాహెబుగారు ప్రస్తుతం ఢిల్లీలో నున్నారు. సంస్థానశాఖామంత్రి సర్దార్ పటేల్‌గారితో వీరు చాలాసేపు సంప్రదించారు. దక్కన్ సంస్థానాల పద్ధతిలో కథియవార్ సంస్థానాలనుకూడా కలిపివేసే విషయమై వీరు మాట్లాడారు. కథియవార్ సంస్థానాలను ఇప్పుడప్పుడే బొంబాయి రాష్ట్రంలో కలిపివేసే ఉద్దేశం లేదు. బ్రిటిషీ ఒకటిగా చేర్చివేయడం అవసరమనీ విషయాన్నే చర్చిస్తున్నారు. బొంబాయి రాష్ట్రంలో కలసిపోవడమూ, మానడమూ అనే విషయాన్ని ప్రజలే నిర్ణయించుకోవాలని సూచిస్తున్న దక్కన్ సంస్థానాధీశులు ఈ విషయమై ఇండియాప్రభుత్వం వారి సలహా తీసుకొంటున్నారు.

బుందేల్‌ఖండ్ సంస్థానాధీశులుకూడా భారతరాష్ట్ర భూభాగాలలో కలిసిపోయే విషయమై సంప్రతిస్తున్నారు. ఇరుసంస్థానాధీశులు రాష్ట్రాలలో చేరిపోతే, అంతర్గత పరిపాలనలో ఏవిధమైన బాధ్యతో నుండదనీ, కాలిమీద కాలువేసుకొని కూర్చోయిగా పింఛన్లు తీసుకోవచ్చుననీ సంస్థానాధీశులు ఉద్దేశిస్తున్నారు. చిన్నచిన్న సంస్థానాలన్నిపోయి, దేశమంతటికీ ఏకరీతిక, రాజకీయ విధానాలు వర్తించేట్లు చేస్తే, పరిపాలన సవ్యంగా సాగుతుందన్నది ఇండియా ప్రభుత్వాభిప్రాయం.

నూతన సంవత్సరాదికి మా అభినందనములు

పాదపరితనమునకు - వృద్ధాప్యమున సుఖజీవనమునకు,

"జగత్సేవా" ప్రావిడెంటు

భీమా పట్టాలు, అందరికి అందుబాటులో నున్నవి.

డిశెంబరునెలాఖరుతో పూర్తిఅయిన వ్యాపారము

ఒకలక్షఏబదిజేలు.

(కంపెనీ స్థాపించిన 8 మాసముల కాలములో)

1-1948 నుండి, ఏజంట్లకు, కమీషను పద్ధతులు, ఆకర్షణీయముగా ఏర్పరచబడినవి.

ప్రత్యేక ప్రాతినిధ్యమునకు గాని, తదితర వివరములకు గాని:—

జగత్సేవా

న్యాచురల్ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధానకార్యాలయము: మచిలీపట్టణము.

బాబా, వి. అ
—రు సింగిల్సుల

ఆంధ్ర రాష్ట్ర అధినివేశప్ర

ఇండోనీసియా సౌహార్ద్రి సందేశం



ఇండోనీసియా సౌహార్ద సందేశాన్ని వెన్నపూసలో జరుగుచున్న అఖిలభారత మహిళాసభకు వినిపిస్తున్న ఉత్తమ సూర్యధర్మ.

చెన్నపు[illegible] సమా[illegible] తమ రాష్ట్ర[illegible] కేంద్రప్రభుత్వా[illegible]

(ఆంధ్రపత్రిక విలేఖరి)

బొంబాయి, డిసెంబరు 30: ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణమును బలపరుస్తూ అధినివేశ ప్రభుత్వ న్యాయశాఖామంత్రి, అధినివేశ శాసనసభ డ్రాఫ్టింగ్‌కమిటీ అధ్యక్షుడు అయిన డాక్టర్ అంబేద్కరు అధినివేశమంత్రివర్గానికి ఒక నివేదికను సమర్పించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఇప్పుడు ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రతికూలురు ఎవ్వరూ లేరు సరికదా మద్రాసురాష్ట్ర ప్రభుత్వము భాషాప్రయుక్తముగ రాష్ట్రములోని ప్రాంతములను ప్రత్యేకరాష్ట్రములుగ ఏర్పాటు చేయవలెనని, అందులోనూ ముఖ్యంగా ఆంధ్రజిల్లాలను వేరు రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే వాదాన్ని బలపరిచింది.

ఆంధ్రరాష్ట్రం స్వయంపోషకంగా ఉంటుందని నిరూపింపకలిగి, మద్రాసువిషయమై ఇతర భాషాప్రాంతాలతో ఒక సమాధానానికి రాకలిగితే వెంటనే ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని నిర్మిస్తూ దాంతోపాటు సరిహద్దునిర్ణాయక సంఘాన్ని ఏర్పాటుచేస్తూ ఆర్డర్-ఇన్-కౌన్సిల్ జారీ చేయడానికి

(2 వ పేజీ చూడుడు)

అఖిలభారత మహిళాసభ అధ్యక్షురాలు శ్రీమతి అనసూయాబాయ్ కాళే గత సోమవారం అధ్యక్షోపన్యాసం చేస్తున్నప్పుడు తీసిన ఛాయాచిత్రం.

రిపబ్లికన్లతో నిమిత్తంలేకుండా ఇండోనీసియఫెడరేషన్ స్థాపించడమే డచ్చివారి లక్ష్యమట

బటేవియా, డిసెంబరు 30: పూర్వం రిపబ్లికన్లవశంలోఉండి ఇప్పుడు తమ ఆధీనములోకి వచ్చిన వివిధ ప్రాంతాలలోనూ రిపబ్లికన్‌పార్టీస్థానే కొత్తగా ఏర్పడిన రాజకీయపక్షాలతో సహకరిస్తూ, లింగాడ్జాటీ ఒడంబడికప్రకారం ఇండోనీసియా ఫెడరేషన్‌ను స్థాపించుకొని సోవడమే తమ ఉద్దేశ్యమని, నెదర్లాండ్సుప్రభుత్వం నేడొక ప్రకటనలో పునరుద్ఘాటించింది. ఆ ప్రకటనలో ఇలా ఉన్నది: "కలప్రాంతాలలో ఏర్పడిన నూతన రాజకీయపక్షాలతో సర్వవిధాలా సహకరించడం నెదర్లాండ్స్‌ప్రభుత్వంయొక్క విధ్యుక్తధర్మమైయున్నది. సుమత్ర తూర్పుభాగంలోను జావా పశ్చిమప్రాంతంలోనూ, మధురదీవిలోనూ కొత్తగాస్థాపించబడిన పార్టీలయొక్క సహకారాన్ని స్వీకరించినందువల్ల, ఆయాప్రాంతాలలో శాంతిరక్షణ బాధ్యతను డచ్చిసేనలు స్థానిక పోలీసుదళాలకు వెన్వెంటనే అప్పగించి వేయడానికి ఆవకాశంఏర్పడింది. దేశమంతటా శాంతి భద్రతల రక్షణ బాధ్యతను సాధ్యమైనంత త్వరలో స్వదేశీయులకు అప్పగించివేయడమే మాలక్ష్యం. కాని అతపూర్వమే ఇండోనీసియా ఫెడరేషన్‌ను స్థాపించవలసిఉన్నది. ఫెడరేషన్ ఏర్పాటుఅయేవరకూ పనిచేయడానికి ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించి ఇండోనీసియా యూనియన్ నిర్మాణానికి మార్గాన్ని సుకరంచెయ్యాలని మా అభిప్రాయం."

సింహళ భారతీయులకు గాంధీజీ సందేశం

న్యూఢిల్లీ, డిశెంబరు 30: "మన ప్రవర్తనలో పరహితంగా ఉంటే, మనయెడ ఇతరుల ప్రవర్తన కూడా దానంతటదే బాగుపడుతుంది." అని గాంధీమహాత్ముడు సింహళవాసులైన భారతీయులకు నేడొక సందేశంలో చెప్పాడు. తనతో సింహళ భారతీయులకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించడానికి వచ్చిన ప్రతినిధివర్గానికి గాంధీజీ ఈ సందేశం ఇచ్చారు.

చైనా అంతర్యుద్ధంలో కమ్యూనిస్టుసేనలవైచెయ్యి

నాన్‌కింగ్, డిసెంబరు 30: మంచూరియాలోనూ, షాన్సీ రాష్ట్రంలోనూ అంతర్యుద్ధం తీవ్రస్వరూపాన్ని దాల్చింది. దక్షిణ షాన్సీరాష్ట్రంలో ప్రభుత్వసైన్యాల బలీయ సైనిక పహరామెవయాంగ్‌చంగ్ నగరం రెండువారాల తీవ్రపోరాటానంతరం నిన్న కమ్యూనిస్టుల వశమైపోయినట్లు నాన్‌కింగ్ సైనిక కార్యాలయంతో సన్నిహితత్వంగల వారివ్వారా నమ్మకంగా తెలుస్తున్నది. ఇతర ప్రాంతంతో సంబంధంలేకుండా నగరాన్ని కమ్యూనిస్టులు వేరుచేసివేసినట్లు ప్రభుత్వ సైనికవర్గాల సమాచారం తెలుపుతున్నది. కడచిన 15 రోజులుగా యాంగ్‌చంగ్ నగరంపై కమ్యూనిస్టులు తీవ్రంగా శతఘ్నులను కురిపిస్తూ, నగరాన్ని ధ్వంసంచేశారు. జూలై 5 వాంగ్‌చంగ్, ఇక్కడ గానాలు నాయకత్వాన కమ్యూనిస్టు సేనలు నిన్నటి దినం నగరమంతటిపైన ఘోరంగా శతఘ్నుల కాల్పులు జరిపారు. దక్షిణ షాన్సీ రాష్ట్రంలో ప్రభుత్వసేనల కట్టకడపటి బలీయ పహరమది. పడమటి హోపె రాష్ట్రంలో రైల్వేజంక్షన్ షిలోబిచియాబ్వాంగ్ పతనం యెంత ప్రధానమైనదో, దీని పతనంగూడా అంత ప్రధానమైనదే.

ఇక్కడి పోరాటంతో ప్రభుత్వదళాధిపతి నిహతుడైనట్లు సైనిక సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

మంచూరియాలో, కమ్యూనిస్టులు 7 వ పురోగామి దండయాత్ర ప్రారంభించి యిప్పటికి ఒక వారంరోజాటింది. ముక్డెన్ నగరబాహ్య రక్షణలను కమ్యూనిస్టులు భేదించుకొని ముందుకు చొచ్చుకొనివచ్చినని, పోరాటం చాలా భయానకంగాసాగుతున్నదని తెలుస్తున్నది. ముక్డెన్ పడమరగా 80 మైళ్లదూరంలో పెయిపింగ్ ముక్డెన్ రైల్వే పడిపోగానున్న చింగ్‌చే ప్రాంతంలో కమ్యూనిస్టులు భారీయెత్తున

(2 వ పేజీ చూడుడు)

రుమేనియాలో రాజరికానికి స్వస్తి: రిపబ్లిక్ సంస్థాపన

మైకేల్ సింహాసన పరిత్యాగం

బుఖారెస్టు, డిసెంబరు 30: నేటితో రుమేనియాలో రాజరికం అంతమైంది. 1940 లో జర్మన్ల వత్తిడిమూలంగా తన తండ్రి కెరోల్ సింహాసనాన్ని పరిత్యజించినతరువాత రాజ్యానికి వచ్చిన, మైకేల్ గూడ యివ్వాళ రాజపదవిని విసర్జించాడు. రుమేనియా పార్లమెంటు రాత్రి అత్యవసర సమావేశాన్ని జరిపి రుమేనియాను రిపబ్లిక్‌గా ప్రకటించింది.

మైకేల్ వయస్సు 26 సంవత్సరాలు. ఈయన 6 సంవత్సరాల పిల్లవాడుగా ఉన్నప్పుడే 1927 జులైలో రుమేనియాకు రాజుగా ప్రకటించడమైంది. ఈయనతాత ఫెర్డినాండ్ చనిపోవడంమూలంగా చిన్న వయస్సులోనే రాజుగా ప్రకటింపబడవలసివచ్చింది. 18 సం॥రాలు వచ్చేటంతవరకు రుమేనియా పరిపాలనను నిర్వహించడానికి ముగ్గురుసభ్యులతో ఒక రీజెన్సీ ఏర్పాటుచేయబడింది. ఈలోగా మైకేల్ తండ్రి థ్రోన్సులో తన ప్రవాసాన్నివదలి 1930 రుమేనియాకు వచ్చి రాజరికాన్ని స్వీకరించాడు. 1940 లో నాతీవత్తిక్రమంగా కెరోల్ రాజపదవిని విసర్జించి ప్రవాసంలోకిపోగా తరువాత మైకేల్

(2-వ పేజీ చూడుడు)



ఐక్యరాజ్యసమితి స్థాపించే ప్రత్యేక నిధిద్వారా యూరప్‌కు ద్రవ్య సహాయం

యుద్ధంలో దెబ్బతిన్న దేశాల పునరుద్ధరణకు హెన్రీ వాలెస్ సప్తసూత్ర ప్రణాళిక

మిల్‌వాకీ, డిసెంబరు 30: అమెరికా అధ్యక్షపదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న హెన్రీ వాలెస్, యూరప్ పునరుద్ధరణకు సప్తసూత్ర ప్రణాళిక నొకదానిని యివ్వాళరాత్రి సూచించాడు. ఈ ప్రణాళికప్రకారం యూరప్ పునరుద్ధరణకు అన్నిదేశాలు ఆర్థికసహాయం చేయాలని, యిలా ప్రోగైనసొమ్మును ఐక్యరాజ్యసమితి వినియోగించాలని వాలెస్ సూచించాడు. హాలెస్ ప్రణాళికలోని సప్తసూత్రములు:

(1) ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణ ద్రవ్యనిధిని యేర్పాటు చేయవలసిందిగా అమెరికా సమితికి సూచిస్తుంది.

(2) సమితిచే నియోగింపబడిన ఉపసంఘం, యీ నిధిని పునరుద్ధరణ కార్యక్రమానికి వినియోగిస్తుంది.

(3) పంచవర్ష ప్రణాళిక ప్రకారం పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కావలసిన ద్రవ్యాన్ని, అమెరికా, తదితరదేశాలు (యీ సహాయాన్ని చేయగలవి) యిచ్చే విరాళాలద్వారా ప్రోగు చేయడమౌతుంది.

(4) అక్షరాజ్యాల దురాక్రమణ ఫలితంగా బాగా నష్టపడిన దేశాలకు, రాజకీయాలతో గాని, సామాజిక వ్యవస్థలతో గాని సంబంధంలేకుండా, కేవలం అవసరాన్ని అర్థతను పురస్కరించుకొనే యీ నిధి పంపకంలో ప్రాధాన్యం యివ్వడమౌతుంది.

(5) ఆయా దేశాల జాతీయ స్వాతంత్ర్య ప్రతిపత్తిని గౌరవిస్తూ, రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని యే షరతులు విధించకుండా, యీ నిధి అవసర దేశాలకు కేటాయించబడుతుంది

(6) కేవల శాంతిప్రయోజనాలకే యీ నిధి యావత్తూ వినియోగింపబడుతుంది. అంతేగాని, మిలిటరీ సప్లైలకు గాని, ఆయుధాల కొనుగోలుకుగాని కాదు.

(7) రుహ్ లోయలోని జర్మన్ పారిశ్రామిక ప్రదేశాన్ని అగ్రరాజ్యచతుష్టయం అంతర్జాతీయ పరిపాలనక్రింద పెడుతుంది. ఈ పారిశ్రామిక వస్తూత్పత్తిని బలోపేతపునరుద్ధరణకు వినియోగించడానికి జర్మనీ తిరిగి యేనాటికి ప్రపంచభద్రతను విచ్ఛిన్నంచేసే దురాక్రమణస్థాయికి రాదని హామీ యివ్వడానికి; యీ పని చేయబడుతుంది.

మొదట తమ మార్షల్ ప్రణాళికను సమర్థించనని అందులో తీవ్రమైన లోపాలున్నాయని వాలెస్ అన్నాడు. ట్రూమన్ సిద్ధాంతమే దానికి ప్రధాన ప్రాతిపదిక గాబట్టి, ఆర్థిక సహాయాన్ని స్వీకరించే రాజ్యాల అంతరంగిక రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవహారాలలో మార్షల్ ప్రణాళిక ప్రమేయం కల్పించుకొంటుందనీ, వాలెస్ అన్నాడు.

అసలు తన తిరుగాడా అంతా ఫుల్టన్‌లో చర్చిల్ ఉపన్యాసంతో ప్రారంభమైందని, యీ ఉపన్యాసం రహస్యయుద్ధానికి బహిరంగ ప్రకటనఅని, రష్యాసాంతాధాయిష్టంగా వర్తించిందని చేసే ప్రతి ఆరోపణను నేను ఒప్పుకున్నా అమెరికన్ సిద్ధాంతాలకు అమెరికా విధానం విరుద్ధంగా ఉండడం తంతవ్యంగాదని వాలెస్ అన్నాడు.

అధినివేశ ప్రభుత్వానికి తెలుసును. కాని ఆంగ్లులు, ఈ విషయాన్ని పునరాలోచించవలసిందిగా కోరుకూ ప్రభుత్వానికొక నివేదికను సమర్పిస్తే సరిహద్దునిర్ణయ కమిషన్ సంఘాన్ని నియమించే సందర్భంలో ఆ సంఘం విచారణ చేయవలసిన అంశాల్లో దీన్ని కూడా చేర్చడానికి అంగీకరించకపోరు.

భారత అధినివేశ ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్ర ఆర్థికస్థితిగతులను వివరంగా, సహేతుకంగా, లెక్కలన్నీ ఇచ్చి తమ రాష్ట్రం అన్ని విధాలా స్వయంపోషకంగానూ స్వయంసమృద్ధంగా నూఉంటుందని నిరూపిస్తూ ఆంగ్లులు వీలైనంత త్వరగా నివేదికను తయారుచేసి భారత ప్రభుత్వానికి సమర్పించడం అవసరమని వీరుమరొకసారి ఉద్ఘాటించారు.

చైనా అంతర్యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

దండయాత్ర ప్రారంభించారు. ఉత్తర చైనా నుంచివచ్చే ప్రభుత్వ సైన్యాలను అరికట్టడానికి యీదండయాత్రలక్ష్యమట. హోపెరాష్ట్రి రాజధాని పోటెంగ్ నగరాన్ని కమ్యూనిస్టుసేనలు చుట్టుముట్టిన, అక్కడ భీషణయుద్ధం జరుగుతున్నట్లు తాజాగా వచ్చేవార్తలనుబట్టి తెలుస్తున్నది. వారాయువ్యంగా రెండు పట్టణాలపై కమ్యూనిస్టులు సాగిస్తున్న ఫిరంగి కాల్పుల శబ్దాలు బాగా వినిపిస్తున్నాయని పెయిపింగ్ నుంచివచ్చే [illegible] వార్తలు తెలుపుతున్నాయి. [illegible] ముఖ్యంగా [illegible] త్యాగం రుమేనియారాజధానిని ఆ [illegible] చరితం చేసింది.

మైకెల్ రాజసింహాసన పరిత్యాగంతో, యిక యూరప్లో బాల్కన్ రాజ్యాలలో మిగిలిన రాజరికదేశం ఒక్క గ్రీసు. కడచిన ఏప్రిల్ నెలలో తన అన్నగారైన జార్జి తరువాత, పాల్ గ్రీసుకు రాజైనాడు.

1939 నుంచి, యింతవరకూ స్వేచ్ఛయ యూరప్‌లో, ఆర్గురు రాజులు, రాజరికాన్ని విసర్జించడంగాని, రాజ్యభ్రష్టులు గావడంగాని, ప్రవాసానికి పంపబడడం గాని జరిగింది.

లండను వర్గాల వైఖరి

రాజరికాన్ని విసర్జించ, మైకెల్ చేసిన నిర్ణయం మూలంగా రుమేనియా అంతరంగిక రాజకీయాల్లో తీవ్ర ఫలితాలు అనివార్యము ఇక రుమేనియాలో కమ్యూనిస్టు ప్రాబల్యానికి ఎదురులేదు అని లండను వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

"బాల్కన్ రాజ్యాల నన్నింటిని ఒక పంథాలో పెట్టడానికి అనుసరింపబడుతున్న విధానానికి యింకొక నిదర్శనం" అని బ్రిటిషు విదేశాంగశాఖా కార్యాలయోద్యోగి ఒకరన్నారు. రుమేనియా రాజరిక పరిసమాప్తి రాజకీయంగా అంత ప్రధాన విషయం గాదని, సోవియటు ప్రాబల్యం విస్తరించిన రంగంలో, రుమేనియాలో రాజరికం అసంగతంగా ఉండుటచే దానిని తొలగించడమైందని వాషింగ్టన్ అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

భద్రతామండలికి ఫిర్యాదు

(1-వ పేజీ తరువాయి)

స్థానప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రయోజనము లేకుండాపోయింది. యుద్ధచర్యలకు అవసరమైన సాధనసామగ్రినంతనూ సప్లయి చేసి పాకిస్తాన్ ప్రభుత్వం దురాక్రమణదారులకు సహాయం చేస్తున్నదని ఋజువు చేయడానికి కావలసినన్ని దాఖలాలు ఉన్నవి.

భారతదేశంతో కాశ్మీర్ సంస్థానచేరిక స్థిరపడిపోయినదని ఆవిషయం పూర్తిగా పరిష్కారమైపోయినదని సంస్థానప్రజలు ప్రజాభిప్రాయసేకరణ అవసరమని తెలుపుచున్నప్పటికిని భారత అధినివేశప్రభుత్వం ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి సిద్ధంగా ఉంది. సంస్థాన భూభాగంనుండి దుండగులను పూర్తిగా తరిమివేసి, శాంతిస్థాపన జరిగినవెంటనే నిష్పాక్షికసంఘం అజ్మాయిషీని సంస్థానం చేరికవిషయమై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి తాము సిద్ధమేనని భారతప్రభుత్వం సంస్థానచేరిక నధిక్షేపించిన పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియచేసింది. అయితే పాకిస్తాన్ ప్రభుత్వం ప్రజాభిప్రాయసేకరణను వాంఛించుటలేదనీ దురాక్రమణదారుల సాయుధబలంతో ఈ సమస్యను పరిష్కరింప సంకల్పించిందనీ స్పష్టమైనది. పాకిస్తాన్‌నుండి దురాక్రమణదారులసంఘాలు భారతదేశంపై పడడాన్ని నివారింపలేకపోతున్నామనికూడా పాకిస్థాన్ ప్రభుత్వం అనేకపర్యాయములు భారత ప్రభుత్వానికి తన అశక్తతను ప్రకటించింది.

భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి నివేదించడంవల్ల ఈ రెండిట్లో ఏదో ఒక పని జరుగవచ్చును. అంతర్జాతీయ నీతినియమాలను అనుసరించి పాకిస్తాన్ ప్రభుత్వం దురాక్రమణుల భారత అధినివేశభాగాన్ని అతిక్రమించడాన్ని అయినా నివారింపవచ్చును. లేదా తన భూభాగాన్ని తన ప్రజలను సంరక్షించుటకు తగిన అవసరమైన చర్యలు తీసుకొనేందుకు భారత అధినివేశ ప్రభుత్వం సంపూర్ణ స్వేచ్ఛనైనా పొందవచ్చును.

రెండవదే జరిగడం తటస్థిస్తే ఇండియా పాకిస్తాన్ సంబంధాలు మరి విషమించిపోగలవు. ఇవేవి అదృష్టహీనులైన శరణార్థులనురించి ఉభయ అధినివేశ ప్రభుత్వాలు అనేక ఒప్పందాలు జరిగినవి. అయితే ఆఒప్పందాలను అమలుజరపడం అనేది ఒకపక్షంనుంచే జరుగుతూ ఉంది.

ఇవేవి ఇండియా పాకిస్తాన్‌లసజరిగిన ఆర్థిక ఒడంబడిక కూడా ఇంకా అమలు జరుగక అలాగే ఉంది. ఈ ఒడంబడికను అనుసరించి భారత అధినివేశ ప్రభుత్వం పాకిస్తాన్‌కు [illegible] కోట్లరూపాయిచ్చుకొనవలసి ఉంది. ఈధనాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ దురాక్రమణదారులకు సహాయంచేయడానికి వినియోగపడుకుందేమో అనే భయంతో వెంటనే ఈధనాన్ని పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇవ్వడానికి భారత ప్రభుత్వం సంకోచిస్తున్నది. ఈ విధంగా సంకోచం చెల్లింపులంపల్ల ఒడంబడికను తిరస్కరించే ఉద్దేశం భారత ప్రభుత్వానికి ఉన్నదని మాత్రం అనుకోరాదు.

"మనం ఈ ఏర్పాటుకు సమ్మతించడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం తెలుపుట్లగా [illegible] ప్రభుత్వానికి గల స్నేహపూర్వకాలకు [illegible] నంగా [illegible] ఉపప్రధాని సర్దార్ పటేల్ [illegible] సభలో [illegible] కలిగించారు.

గ్రీక్ అంతర్యుద్ధం

ఏథెన్సు, డిసెంబరు 30: కోనిట్సునగరంపై దాడిచేస్తున్న గెరిల్లాసైన్యాలను కాల్‌పాకపర్వతాలనుంచి గ్రీక్ ప్రభుత్వ సైన్యాలు సైరుతిదిశగా తరిమివేశాయనీ, గెరిల్లాలు విపరీతనష్టంతో తిరోగమిస్తున్నారని, గ్రీక్ యుద్ధశాఖామంత్రి కార్యాలయం యివ్వాళ ప్రకటించింది.

కొనిట్సునగరంవద్ద పరిస్థితిలో యేమీ మార్పులేదు. త్రోవపొడుగునా పర్వతప్రాంతాలలో తెమ్మెరుకొన్న గెరిల్లాలతో రెండురోజులపాటు తీవ్రంగా పోరాడి చిట్టచివరకు, 3 వేల గ్రీక్ ప్రభుత్వసైనికులదళ మొకటి కోనిట్సునగరం చేరుకున్నారని, జనరల్ మార్కోస్ గెరిల్లాసైన్యం చుట్టు ముట్టబడిన నగరాన్ని విడిపించుటకు యీ సైనిదళం రప్పింపబడిందని ఇదివరకే సమాచారం వచ్చింది. 1940 లో ఇటాలియన్ దండయాత్రాసందర్భంలో కొనిట్సు నగరంచుట్టూ త్రవ్వబడిన కందకాలలో గెరిల్లాలు స్థావరమేర్పరుచుకొనివున్నారు.

జనరల్ మార్కోస్ ఆధిపత్యాన గెరిల్లాలు నెలకొల్పిన ప్రభుత్వాన్ని గుర్తించడమా లేదా అన్నవిషయంపై అమెరికా తన విధానాన్ని స్పష్టపరుస్తూ ప్రకటన చేయగలదని ఏథెన్సు రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. ఈప్రకటన బ్రిటన్ చేసిన ప్రకటనకన్నా ఘాటుగా లేకపోయినా కనీసం ఆ స్థాయిలోనైనా ఉండగలదని అనుకొంటున్నారు. జనరల్ మార్కోస్ ప్రభుత్వాన్ని యేదేశాలైనా గుర్తించడం జరిగితే బ్రిటన్ అమెరికాల హామీతో వెంటనే గ్రీక్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేస్తుందట.

ఐక్యరాజ్యసమితి ప్రణాళిక 51-వ నిబంధన ననుసరించి ఆత్మరక్షణకోసం గ్రీసు అన్యదేశాల సహాయాన్ని అర్థిస్తున్నదని అనుకొంటున్నారు.

సంగీత పరిషత్తు

మైలాపూరు సుందరేశ్వరహాలులో జనవరి 1 వ తేదీ 3-30 గం. చిత్తూరు సుబ్రహ్మణ్యం. గాత్రం, పాట, 5-30 గం. మహారాజపురం విశ్వనాథయ్యరు గాత్రపాట పాప వెంకట్రామయ్యరు ఫిడిలు, పాలఘాటు మణిఅయ్యరు మృదంగం, రాత్రి 9-30 గం. టి. ఎన్. రాజరత్నం పిళ్లై నాగస్వరం వాయిద్యం జరుగును. సందర్భంలోనే సర్దార్ పటేల్ మరి విషయాన్ని కూడా స్పష్టం చేశారు. ఒడంబడికను విజయవంతంగా అమలుపడం ముందు ముందు ఉభయతా ఉద్భావ సామరస్యాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టంగా ప్రకటించారు.

బిటన్ వైఖరి

కాశ్మీరు సమస్య భద్రతామండలిలో చర్చకువచ్చే సందర్భంలో భారతజాతి తనకై తాను ఎలాంటిచర్యా తీసుకోలేదనిన అగత్యం ఏర్పడకుండా శీఘ్రమార్గాన పరిష్కారం కావడానికి జరుగు ప్రయత్నాలనుబలపరచవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితిలోని ప్రతినిధులను ఆదేశింప నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. కాశ్మీరుపై భారత ప్రభుత్వం ఫిర్యాదుచేయ సంకల్పించిన వర్తమానంనుండి ఉత్పన్నమైన మొదటి అంశం ఇది. భారత అధినివేశ ప్రభుత్వం తన సంకల్పంగురించి బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు అధికవర్గాలకు చెందినవారు గ్రహించగలుగుతున్నారు. ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వం కాశ్మీర్ సంక్షోభంపై చాలా ఆందోళన చెందుతూ ఉంది. రాజీమార్గాన ఇండియా-పాకిస్తాన్ వివాద పరిష్కారంకోగల ప్రయత్నాలకు ప్రోత్సహించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆతురత చూపుచున్నది. వీలైనంత త్వరగా భారత ప్రభుత్వ సహకారం విచారణకు వచ్చేటట్లు అందుకు పాకిస్తాన్ ప్రభుత్వం సహకరించేలా ఇవ్వవలసిందులకు అవకాశం కల్పించడానికి గట్టి ప్రయత్నాలే జరుగుతున్నవి. స్నేహభావంతో శాంతియుతంగా పరిష్కారం కావడానికి అంతరాయంగా పరిణమించగల నావ ప్రతినావముల నివారించుట వాంఛనీయమనే అభిప్రాయం సర్వత్రా ఉన్నది. అందువల్ల భద్రతా మండలిలో ఈ ప్రశ్న చర్చకువచ్చినా రాజీ పరిష్కారానికి అవరోధాలు కల్పింపగల తొందరపాటు నిర్ణయం ఏమీ జరగరాదనే అభిప్రాయం కూడా ప్రబలంగా ఉంది.

ఐక్యరాజ్య సమితి న్యాయశాస్త్ర ప్రవీణుల అభిప్రాయం

లేక్‌సక్సెస్, డిసెంబరు 31: కాశ్మీర్ సమస్యను గురించి భారత ప్రభుత్వం [illegible] నభిప్రాయం సబబుగానూ, చట్టబద్ధంగా ఉందని ఐక్యరాజ్య సమితి న్యాయశాస్త్ర ప్రవీణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికీ రాజీమార్గాన పరిష్కారానికి కాశంవుంచనే ఆశసమితివర్గాలకు [illegible]. ఐక్యరాజ్య ప్రణాళిక 51-వ [illegible] నుసరించి ఏవిధానాన్నయి [illegible] తీ[illegible] సంపూర్ణతను దాటి [illegible] చైనా భద్రతా [illegible] చ్చును [illegible] తగిన

సింధు హిందువుల కష్టములు

సింధు ప్రభుత్వమునకు గాంధిమహాత్ముని సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 30: ప్రాణనష్టము తప్పుట మాను జనసమూహమును హత్యాకాండ నేటి ప్రార్థనాసంతరి సభలో పలికించెను. క్రమశిక్షణతో మెలగవలె నని ఉద్బోధించెను.

కరాచీ సంస్థానమునుండి వచ్చిపోయిన వారులను, నిక్కులను, ఇతర వస్తువులను నిష్పక్షపాతంగా వెళ్లనీ మహాత్ముడు ఉపదేశించెను. ఇట్టివారికి వసతి సౌకర్యములు కల్పించవలెనని, వారి సామానులు వారితో తీసికొని వెళ్లనివ్వవలెనని ముహాత్ముడు [illegible]

సింధు హిందువుల దుస్థితి

భావల్పూర్ విషయమై తాను చెప్పినది సింధుకు గూడ వర్తించునని చెప్పి మహాత్ముడిట్లనెను: "నాకువచ్చిన వార్తలనుబట్టి సింధులో హిందువు డెవ్వడు, ఒక్క హిందువులనేల, ముహమ్మదీయేతరు డెవ్వడు సురక్షితముగా నుండజాలడని స్పష్టమగుచున్నది. విద్యా సంస్థలను గూడ [illegible] త్వము వారు వశపరచుకొనుచున్నారు. యథాని [illegible] వచ్చు [illegible] ము నివ [illegible] పలనిన [illegible] కోరు [illegible] రుచు [illegible] ఈ [illegible] [illegible] [illegible]

లస
ష్టం

రాయణగారి
స

బగు 26: అఖిల
త్రిపార్శ్వ సంఘ అన్న
లక్ష్మీనారాయణగా
న్నారు: గుంటూరు,
కృష్ణాజిల్లాలలో యీ
వరకు కురిసిన అధిక
వలన ధాన్యం ఉత్పత్తి
కూలిపోయిరి. జనపవి
300 ధరకుకొని, చల్లిన
ంతా నాశనమై పోయి
నుండి రైతాంగం యిప్ప
నే ఆశలేదు. ఆంధ్రరాష్ట్రి
కాంగ్రెస్ సంఘం
ంచిన విధముగా ప్రభుత్వం
కమిటీని నియమించి, నష్ట
ల్పి, రైతులకు అవసరమైన
యము చేయవలెను. జనప విత్తు
లోలను వెంటనే తొలగించ
ఎరువులు, పశుగ్రాసం మొదలగు
విగా సరఫరా చేయించవలెను.
వ సంవత్సరమునకు విత్తనములు
చేయవలెను. విచారణ కమిటీ
ప్తు చేసిలోపల శిస్తువసూళ్లు పూర్తి
నిలిపి వేయవలసిందని ప్రభుత్వమును
కుచున్నాను.

తెక్కలి తాలూకాలో
అతివృష్టివలన పంటలనష్టం

వజ్రపు కొత్తూరు, డిసెంబరు, 27
తెక్కలి తాలూకా కాంగ్రెస్ సంఘప్ర
ధానకార్యదర్శి శ్రీ పి, టి, నాయుడు
గారిట్లు వ్రాయుచుండిరి.
తెక్కలి తాలూకాలో పంటకోతల
సమయమునకు వర్షములు అధికమగుటచే
పంటచాలానష్టమైనది. రాబోవు సంవత్స
మునకు విత్తనములు దొరకుట కూడదుర్ల
భము. ప్రభుత్వము పరిస్థితులను గమనించి
వ్యవసాయ శాఖద్వారా రైతులకు విత్తన
ములు సప్లయి చేయించ వలసినదని కోరు
చున్నాను.

తుపానువలన విశాఖజిల్లాలో
పంటల నష్టం

విజినిగిరి, డిసెంబరు 26: విశాఖపట్నం
జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ, జి. వి.
అప్పారావుగారిట్లు వ్రాయుచుండిరి.
పరిపంట కోతలు అయినవెంటనే తుపాను
వచ్చుటవలన అపారనష్టము సంభవించి
నది. కొన్ని తాలూకాలలో పరిపంట
పూర్తిగా నాశనమైపోయినది. పెసర,
మినుము, మిర్చి మొదలగు పైరుమొక్కలు
కూడ నీటి ముంపువలన కుళ్లిపోయినవి.
నష్టపడిన రైతులకు ప్రభుత్వ సహాయము
అత్యావసరము.

దాళ్వా పంటకు అదనంగా
26 వేల యకరములు

ఏలూరు, డిసెంబరు 26: జిల్లాకలె
క్టరు, ఎగ్జిక్యూటివు ఇంజనీరు,యితర ప్రభు
త్వ ఉద్యోగులు నిన్న సమావేశమై, యీ
సంవత్సరం గోదావరి పశ్చిమడెల్టాలో అద
నంగా 26000 యకరములలో దాళ్వాపంట
సాగుచేయుటకు అనుమతి యిచ్చినట్లు
తెలియుచున్నది. గత సంవత్సరం, అద
నంగా 33 వేల ఎకరములలో దాళ్వాపంట
సాగుచేయుటకు అనుమతి యివ్వబడెను.
కాని నీటిసరఫరా లేకపోవుట వలన పంట
చాలచోట్ల నష్టపోయినదని యీ సం
వత్సరం త్రిప్పించినట్లు తెలియుచున్నది.
(స్వ. వి.)

గ్రామాంతర ధాన్య
రవాణా కంట్రోలు

ఇదికూడా అదనంపంట జిల్లాలో
రద్దు కావాలి

పొన్నూరు, డిసెంబరు 29: అ. భా.
రిపంట ఉత్పత్తిదారుల సంఘమునకు
ప్రెసిడెంటయిన గోగినేని లక్ష్మీనా
రాయణగారు యీ క్రిందిరీతిగా ప్రకటిం
చినారు. అధికపంట ఉన్నటువంటి
మనులు జిల్లాలయందు లెవనింపు పూర్తిగా
రద్దుచేయుటకు మద్రాసు గవర్నమెంటు
న్ను కేంద్రప్రభుత్వమును నిర్బంధించి
నది. ఇందుకు ఉభయ ప్రభుత్వ
ములకు మా అభినందనములు.
కాని, ఒకగ్రామమునుంచి ఇంకోగ్రామ
నికి ధాన్యమును స్వేచ్ఛగా రవాణా చేయు
టకుగాని తీసికొని పోవుటకుగాని
వీలులేకుండా గవర్నరు కంట్రోలు
పద్ధతి ఇంకో అమలులో ఉంచబడి యు
న్నది. పంటతక్కువ ప్రాంతాలైన గ్రామా
లకు ధాన్యం సరఫరా అగు నిమిత్తము యీ
రవాణా కంట్రోలును రద్దుచేయాలి. ఈ
కంట్రోలును తొలగించనియెడల ప్రజలు
రవాణా లైసెన్సుదారుల దయాదాక్షిణ్య
ములకు పాత్రులగుదురు. కంట్రోలుపద్ధతి
సక్రమంగా నిర్వహింపబడినట్లయితే
శ్రేయస్కరమేకాని సరిగా నిర్వహింప

ప్రత్యేక సంఘములు
జాతీయాభివృద్ధికి నిరోధంగా
నుండరాదని భక్తవత్సలంగారు.

మదరాసు, డిసెంబరు 29:—గుంటూరుజిల్లా
మహాజనసభ 23 వ వార్షిక సమావేశ
ప్రారంభోత్సవం పరసవాకం హైస్కూ
లులో మంత్రి భక్తవత్సలంగారు నిన్న
సాయంకాలం జరిపిరి. ప్రత్యేక కులసభలు
స్వకుల సాంఘికస్థితి అభివృద్ధికి పాటుపడు
చున్నవుగాని జాతీయాభివృద్ధిని నిరోధం
చేటట్లు ప్రవర్తించరాదని సలహా చేసిరి.
డాక్టరు. కృష్ణారావు, (మేయరు)గారు
పతాకోత్సవం జరిపి యీ సంఘంవారు
జాతీయ ప్రభుత్వాన్ని పూర్తిగ బలపర
చాలని కోరిరి. అధ్యక్షులు రాజగోపాల
నాయుడుగారు యీ సంఘంచాల పెనుక
బడియున్నది, కనుక ప్రభుత్వమువారు,
ఉచిత విద్యాసౌకర్యాలు ఎక్కువ
ఉద్యోగాలు యిచ్చి తోడ్పడవలెనని
కోరిరి.

ఆంధ్రమహాసభ
ఢిల్లీలో కార్యాలయం

మదరాసు, డిశంబరు 29: ఆంధ్రమహా
సభ కార్యవర్గ సమావేశం అప్పారావు భవ
నములందు నిన్న సాయంకాల శ్రీరాజా
రంగాయప్పారావుగారి అధ్యక్షతను జరిగి
నపుడు ఢిల్లీలో సభతరపున అధ్యక్షులు
ఆంధ్రరాష్ట్రంగూర్చి రాయబారం వెళ్లి
నపుడు జరిగినదంతయు చెప్పిరి. రాష్ట్రం
చేకూరేవరకు మహాసభ కార్యాలయం
ఒకటి ఢిల్లీలో స్థాపించుటకు తాము నిశ్చ
యించినట్లు తెలిపిరి. మద్రాసు కార్యాల
యం జనవరి 2 వ వారంలో ప్రారంభించు
టకు నిశ్చయించబడెను. అందుకు తమ భవ
నంలో 3 గదులు అన్ని సౌకర్యములతో
ఒసంగదనని కె. అప్పారావుగారు తెలిపిరి.
వారు ఉభయులకు సభవారు కృతజ్ఞత
తెలిపిరి,

ఒరిస్సా సరిహద్దుప్రాంతములందు ఆం
ధ్రుల ప్రచారమును నిరోధించుచు నిర్బంధ
చర్యలకు గడంగుచున్న ఒరిస్సాప్రభుత్వ
చర్యను గర్హించుచు తీర్మానించి, మద
రాసు ప్రభుత్వంవారు అందుకు తగిన ప్రతీ
కారచర్య గైకొని మదరాసుసరిహద్దులలో
ఒరియా నాయకుల ప్రచారమును అరికట్ట
కోరుచు తీర్మానించబడెను.

ఆంధ్ర సరిహద్దు సంఘం
ప్రభాతభేరీ

ఆంధ్రరాష్ట్ర సరిహద్దు నిరూపణ సంఘం
వారి ప్రభాతభేరీ ఉత్సవం ఆదివారం
ఉదయం హారిసు రోడ్డులో సుందరరావు
నాయుడుగారి రింటిదగ్గర బయలుదేరి మువ్వం
టరోడ్డు, సెరియుమెట్టి చూళాయి, జార్జి

బజనియెడల గ్రామోద్యోగి మొదలుకొని
ప్రతి ప్రభుత్వోద్యోగియున్ను రైతులను
వ్యవసాయ కూలిజనాన్ని పీడించగలరు.
బ్లాకుమార్కెటు వ్యాపారము విపరీతంగా
వృద్ధికాగలదు. కనుక మద్రాసు మంత్రి
వర్గము యీ గ్రామాంతర ధాన్యరవాణా
కంట్రోలును వెంటనే రద్దుచేయవలెను.

అవసర పదార్థములపై కంట్రోలు
తొలగింపు

రాష్ట్రంలో పరిస్థితి

పెనుకొండ, డిసెంబరు 29: కంట్రో
లుతొలగించిన ఫలితంగా యీపట్టణంలో
సంతవారు కగుపు ఏర్పడినది. కంట్రోలు
ఉన్నకాలంలో వీశపంచదార ధర 15 అ
ణాలు. ఇప్పుడు వీశధర 2¼ రు. ఉన్నది.
తంజావూరు పట్టు రూపాయకు 5/16 శే.
చొ॥ న దొరుకుచున్నది. బియ్యము రూ
పాయకు 2¼ శే. చొ॥ న దొరుకుచున్నవి.
కిరసనాయిల్, లోగడ యిచ్చువానిలో
మూడవవంతు మాత్రమే రేషన్ షాపులలో
యిచ్చుచుండిరి. కంట్రోలువున్న కాలం
లో కందులు రూపాయకు 2¼ శే. అమ్మగ
ఇప్పుడు రూపాయకు ఒక శేరు చొ॥ న
అమ్ముచుండిరి. పెసలు దొరుకుట కేరు
పెట్టలేదు రూపాయకు ఒక శేరు చొ॥ న
అమ్ముచుండిరి.

రాగులుసంతీందు బీదరైతుల
కిడగండ్లు

కళ్లేఅసంతపురం, డిసెంబరు 27: గుంటూరు
జిల్లా కిసాన్ కాంగ్రెస్ సంఘ ప్రధాన
కార్యదర్శి శ్రీ జనగర్ల సత్యనారాయణగా
రిట్లు వ్రాయుచుండిరి.
గుంటూరుజిల్లాలో ముఖ్యంగా రేపల్లె
బాపట్ల తాలూకాలలో బీదరైతాంగము
ఇసకభూములలో దొరుకులకింద రాగులు
తమిదలు, చోళ్లు పండించుచున్నారు. మ
పైరులు పుష్కలముగా ఫలించుటకు
అమోనియా ఎరువులు అవసరము. ఈ ఎరు
వులు దొరకకపోయినచో పంట బాగా
పండదు. పైపంటలను పండించుచున్న
బీదరైతాంగము అమోనియా ఎరువులు దొర
కక మిక్కిలి యిబ్బందిపడుచున్నారు.
కాబట్టి ప్రభుత్వము వెంటనే అమోనియా
ఎరువులను సప్లయి చేయవలసిందని కోరు
చున్నాను.

కళాశాలోపాధ్యాయుల
వేతనాలు
చెన్నపురి సభ తీర్మానాలు

చెన్నపురి, డిసెంబరు 28: ద్వితీయ
రాష్ట్ర కళాశాలోపాధ్యాయ మహా
సమావేశం నేదునూరి రత్నస్వామిగారి
అధ్యక్షతక్రింద జరిగినప్పుడు వేతనాల
మొదలగువానిపై ఈ క్రింది తీర్మానాలు
చేయబడినవి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతన విచా
రణ సంఘ సూచనలను కళాశాలోపాధ్యా
యులకుకూడా అనువర్తింప చేయవలెను.
రు 150 కు తక్కువకాకుండా ఆరంభ
వేతన ముండవలెను. ట్యూటర్లకు, డిమాన్
స్ట్రేటర్లకు కనీసం రు. 100 ఆరంభవేతన
ముండవలెను. కేంద్రప్రభుత్వోద్యోగులతో
సమానంగా కరువుభత్యాల నివ్వవలెను.

కళాశాలోపాధ్యాయుల సంఘాన్ని
గుర్తించకుండుట ప్రభుత్వానికి న్యాయం
కాదని ఒక తీర్మానంలో చెప్పబడింది.

కళాశాలోపాధ్యాయులందరికీ,
ప్రభుత్వ కళాశాలల్లోగాని, ఇతర కళా
శాలల్లోగాని వేతనాలు ఒకేరీతిగా ఉండి
వలెను.

ప్రభుత్వపు ధనసహాయ విధానం మార
వలెను.

రాజకీయపు పెన్నికల్లో ఉపాధ్యా
యులు పాల్గొనరాదను ప్రభుత్వ నిషేధం
తొలగవలెను.

గ్రంథాలయాల బిల్లు శీఘ్రంగా అమలు
జరుగవలెను.

కొంతకాలంవరకూ అనగా దాదాపు
పది సంవత్సరాలు ఇంగ్లీషును నిర్బంధంగా
ద్వితీయభాషా విషయంగా విద్యాల
యాలలో బోధించవలెనని బోధన భాషా
నిర్ణయ ఉపసంఘం సభకు నివేదించింది.

విద్యాస్వాతంత్ర్య సూత్రప్రకారాన్ని
తయారుచేయుటకు సభచే ఒక కమిషన్
నియమించబడింది.

పంచాయతీ బోర్డు

వేటపాలెం పంచాయతీబోర్డును ఏడాది
వరకు రద్దుచేసినట్లు మదరాసు ప్రభుత్వం
వారు గజటులో ప్రకటించిరి.

మదరాసు మేయరు డా॥ యు. కృష్ణ
రావుగారు అ. భా. మహిళా సభ ప్రతి
నిధులకు 31 తేదీన కౌన్సిలేషను భవన
ములో విందొసంగెదరు.

యల్. ఐ, యం. వైద్యమహాసభ

మద్రాసురాష్ట్ర యల్. ఐ. యం.
సంఘ కార్యదర్శియగు యస్. హనుమంత
రావుగారు తెలియజేయునదేమి యిట్లు వ్రాయు
చున్నారు: మద్రాసురాష్ట్ర యల్. ఐ.
యం. వైద్య మహాసభ బళ్ళారిలో డా॥
వై. సూర్యనారాయణరావు, యల్. ఐ.
యం. గారి అధ్యక్షతను 1948 జనవరి 2
తేదీ 3 తేదీలయందు జరుగును. మద్రాసు
ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి ఏ. బి.
శెట్టిగారు ప్రారంభోపన్యాస మొసం
గెదరు.

మదరాసు రెంటుకంట్రోలరు

హౌస్, సైటు ఉద్దేశ్యాలకు సాధారణ
ముగాను, మదరాసు రెంటు కంట్రోలరుగా
నియమింపబడిరి.

అనుమతి లేనిది ఉన్నవారు ఊరేగిం
చుట నిషేధం. దమ్ తిగులు మద్య సు
జాలు ఆభరణపు అమలువంగుండు నని
పోలీసు కమిషనరుగారు ప్రకటించిరి.

త్యాగరాజ సంగీత కళాపరిషత్తు
బెజవాడ

1948 సం॥ ఫిబ్రవరి 1, 2, 3 తేదీల
యందు బెజవాడలోని త్యాగరాజ సంగీత
కళాపరిషత్తుయొక్క ద్వితీయ వార్షికోత్స
వము జరుపబడును. గాత్రము, వీణ, వేణు,
వీణ యీ మూడింటియందును పోటీపరీ
క్షలు జరుపబడును. 20 సం॥ వయస్సుకు
లోబడిన కర్ణాట సంప్రదాయ సంగీతము
నభ్యసించుచున్న బాలకులు పాల్గొనవచ్చు
ను. పోటీచేయువారు 15-1-48 తేదీలోగా
పరిషత్కార్యాలయమునకు దరఖాస్తులు
పంపుకొనవలెను. మూడు బహుమానము
లుండును. కీ॥ శే॥ పుచ్చా కోటయ్యగారి
జ్ఞాపకార్థము వారి ధర్మపత్నియగు పుచ్చా
పాపితక్కమ్మగారు యిచ్చెదరు.
మొదటి బహుమానం రూ 30, రెండవది
రూ 25, మూడవది రూ 15 లు విలువకు
తక్కువలేక యుండును.

పవును రాజమహేంద్రవరం, రాజాచేట, మైల
వరములు లనుకోవలెను. సాంబమూర్తి, సు
బ్బరావు నాయుడు, కర్నూలు, సంగరశాస్త్రి
గారు నాయకత్వమున 8 మైలూరు లారీ
లలో ఆంధ్రులు పెక్కండ్రు జాతీయ
పతాకములతో ఊరేగిరి. "మదరాసు
ఆంధ్రులదే" యని జయధ్వానములు
చేయుచుండిరి.

కార్యవర్గంవారు సాయంకాలం సం
వేశమయి, నెలకు రెండవదివారములందు
ఉత్సవములు సభలుచేసి, మదరాసు ఆంధ్ర
రాష్ట్రంలో చేరాలను ప్రచారం కొనసా
గింప తీర్మానించిరి.

ఈ సంక్రాంతి సమయమున
మా పోషకులందరకు
అభినందనములు
నూతన సంవత్సరమున
శాంతి, సుహృద్భావ
మనకు కలుగు

ది తాతా ఆయిల్ మిల్స్ లిమిటెడ్.

సంక్రాంతి, నూత్న సంవత్సర

గడచిన సంవత్సరంలో అభిమానమున
మద్రాసు హోండ్లూం వీవర్స్ కోఆపరేటివ్
అభినందనము లర్పించుచున్నారు. వారి
వారికి ఎక్కువసేవచేయుటకును, గరబలో
వారు సంతోషముతో ప్రకటించుచున్నా
భరలపై లెక్కగట్టి చిల్లర అమ్మకపు
ప్రజలు, రాష్ట్రమంతటాగల మా సేల్స్
లనినసరకును కొనుట మూలముగా, ఈ
గోరుచున్నాము. ఈ తగ్గింపు 1948
మాత్రమే వుండును.

మద్రాసు హ్యాండ్లూం వీవర్స్
కో-ఆపరేటివు సొసైటి, లిమి.
6-A, వుస్సుగోడ్, మౌంట్‌రోడ్, మదరాసు.

నూత్న సంవత్సర అభినందనలు
మా హితైషులకు, ఉద్యోగులకు, పాలసీహోల్డర్లకు,
ఏజెంట్లకు, డాక్టర్లకు
శుభప్రదము, అభివృద్ధిదాయకము నగు
నూతన సంవత్సరము
కలుగవలెనని కోరుచున్నాము
న్యూఇండియా అస్యూరెన్స్
కంపెనీ, లిమిటెడ్.
(హెడ్డాఫీసు : బొంబాయి)
జీవితి, గ్నీ, నౌకా, ప్రమాద భీమాలను నిర్వహించును
మద్రాసు బ్రాంచి 4 & 5, ఫస్ట్ లైన్ బీచ్ — కె. గణపతి, బ్రాంచి మానేజరు

అన్నిరకముల నోటిపుగాళ్ళు, పాలామసాల, మా పేర్లు
"ది మోహినీ జార్దా & పాన్ బహార్"
కావలసినచ్చినప్పుడు ఎల్లప్పుడు మమ్ము జ్ఞాపకముంచుకొనండి.
MATHU RAM BENI RAM Ltd,
Post Box No. 11, Benares.
ప్రీజాంపిల్సుకు, ధరల జాబితాకు వ్రాయండి. జాబులు యింగ్లీషులోవ్రాయవలెను
బ్రాంచీలు : కలకత్తా – బొంబాయి – రంగూను.

కాసబిన్
ప్రసిద్ధమైన దద్దుర్లందు
ఇది
జలుబు, దద్దు, ప్రారంభదశలోను, వాంతిరినను, రొమ్ము తడిసిన, న్యూమోనియా, కక్కువాంతిదద్దు, పుట్టువచ్చు తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స
బెంగాల్ కెమికల్
కలకత్తా :: బొంబాయి.
సోలు ఏజంట్లు: ఎస్. జేకాయ్ గొండక్ అండ్ కో, 41, బందరువీధి, మదరాసు.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black Any 16 cakes by V.P. for Rs. 3 only.
DIAMOND SOAP Co., Kalyan.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ రాజమండ్రి

నేడె విలుపడినది
సంక్రాంతి
చందమామ
పత్రికాసంచిక
గమ్మత్తు గమ్మత్తు కథలు
రమ్యమైన రంగురంగు బొమ్మలు
నవ్వుగొలిపే హాస్య చిత్రాలూ
పాటలు, పజిలు, సమస్యలు
ముగ్గులు ఇంకా ఎన్నో ఉన్నాయి.
160 పేజీలు రు. 1-4-0 పాలు వ్రంధా 6-0-0
నేడే చందాదారుగా చేరండి.
ఆఫీసు
37, ఆచారప్పన్ వీధి, మద్రాసు 1.

దీనినేకోరుదు...
"EVEREST" "BIG SIX" OR "CROWN IT"
ASBESTOS CEMENT CORRUGATED SHEETS
"ఎవరెస్ట్" "బిగ్‌సిక్స్" లేక "క్రౌన్ ఐట్"
యాస్బెస్టాస్ సిమెంట్ కర్రుగేటెడ్ షీట్లు.
ఇండియా మరియు పాకిస్థాన్‌లో 14 సంవత్సరములకు పైనుంచి యీ రకములు వాడ బడుచున్నవి. ఇవి చెడిపోవు పేరు తెలియును.
యాస్బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - మద్రాసు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.
మంథలోగల బ్రాంచి : 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి : 15 పుళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

ఆంధ్ర శేషగిరిరావు బి.ఏ.
రచియించిన
అమృతధారలు
కొలనుకారలు
రుధిరధారలు
ఒకొక్క బానిలో
పలువురి కాల వంటపద్యములు, పంటపద్యములు, సిద్ధమీరుగాలు, దివ్యవిపాకాలు, మహారపు విలువలు, మున్నగు అనేక విశేషాంశాలు. రు 3-6-0 లు మనియార్డరు పంపువారికి 3 గ్రంథాలూ రిజిస్టరుపోస్టులో పంపుతాము.
జయానికేతనమ్ : నుచరాను-7

కావలెను

మద్రాసు సివిల్ సప్లయిస్ కమిషనరు

వారి క్రింద, డిప్యూటి ప్రొవిన్షియల్ రోడ్ ట్రాన్స్పోర్టు ఆఫీసరు (గజెటెడ్) ఉద్యోగమునకు దేశపు అర్హులు గలవారివద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెల 1 కి రు. 400/- లు స్థిరమైన జీతముతో, ప్రస్తుతమునకు యీ ఉద్యోగము 31-8-1948 తేది అఖరువరకు తాత్కాలికముగ మంజూరు చేయబడినది.

అభ్యర్థులకు ఏ ఆఫీసులోనైనా అడ్మిని స్ట్రేషనులో కనీసము 3 ఏళ్ల అనుభవముండవలెను. వయస్సు 35 సంవత్సరములకు మించరాదు. జయాటి డ్యూటీలను నెరవేర్చుటకు శారీరకముగా తగియుండవలెను. ఆటలో మోటారు ఇంజనీరింగులో గాని మెకానికల్ ఇంజనీరింగులో గాని లైసెన్సులు కలిగియుండవలెను. లేదా మోటార్ వెహికిల్సు ఇన్స్పెక్టర్ల పరీక్షలు ప్యాసు కావలెను. లేదా ఏ ఇతర రికార్డైనాజుడు మోటారు డ్రైయివింగు కోర్సులోనైనా ప్యాసై అనుభవము కలిగియుండవలెను. పై అనుభవములకు తోడు గ్రాడ్యుయేటు లైనవారికి ప్రాముఖ్య మీయబడును. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో సబార్డినేటు హోదాలో పని చేయు ఆఫీసర్లు గూడా అర్హులు. పైచెప్పిన అర్హతలు కలిగియున్నచో, వారు గూడ దరఖాస్తు చేయవచ్చును.

మద్రాసు, చేపాకు, సివిల్ సప్లయిస్ కమిషనర్ వారి సెక్రటరీకి 10-1-1948 తేదీలోగా చేరులాగున దరఖాస్తులు పంపవలయును.

క్రాఫ్ట్

మిక్కిలి ఆధునికమైన మాడల్
క్రెడిట్ ప్రింటింగ్ మెషిన్
&
రోలర్ ఫ్యూజ్ ప్రెస్సు
పైనాలు:
క్రాఫ్ట్ ఫోలియో, ఫుల్స్కాప్ ఫోలియో
ఇంకను
క్వార్టర్ డెమ్మీ ఫోలియో
స్టాపు నుండి డెలివరీ యివ్వబడును.
MACHINES & CRAFTS LTD.,
4/C, Garstin Place, Calcutta 1.

ఈ అద్భుత
ద్రవబాధ నివారిణి మీ
చర్మ
వ్యాధులకు వాడండి
మీ కెమిస్టుదగ్గరగాని బజారులో గాని దొరకును.

డి.డి.డి. ప్రిస్క్రిప్షన్
D.D.D. PRESCRIPTION
No. 1.

బొంబై షెరీఫ్ శ్రీమతి మెతిన్‌ఖాంగారు చెన్నపురిలో జరుగుచున్న అఖిల భారత మహిళాసభ సందర్భమున ఏర్పాటు చేసిన వస్తుప్రదర్శన ప్రారంభోత్సవం సోమవారం జరిపారు.

జాతీయజీవనంలో స్త్రీలు ప్రముఖపాత్ర వహించాలి

అఖిలభారత మహిళాసభకు నెహ్రూసందేశం

భారత మహిళా ఉద్యమ అభివృద్ధిని సమీక్షిస్తూ శ్రీమతి ధన్వంతి రామారావు ఉపన్యాసం

చెన్నపురి, డిశెంబర్ 30 : "ఉత్తర హిందుస్తానము గత కొద్ది మాసాలలో ఘోర హింసల్ని అనుభవించింది. అందు నోఎక్కువగా బాధపడింది స్త్రీలు. బాధితులందరినీ ఓదార్చి, వారికి సేవచేయుటయే గాక, ముందెప్పుడూ ఇట్లాంటి విషాద సంఘటనలు జరుగకుండా చూచేటందుకోసం భారతస్త్రీలు పూనుకోవాలి. మన జాతీయ జీవనంలో స్త్రీలు అత్యంత ప్రముఖ పాత్ర నునిర్వహించవలసి అవసరం—వారు అట్టి పాత్రను నిర్వహించగలరు. లేకపోతే మన జాతి సర్వతోముఖంగా అభివృద్ధి చెందదు—మనకు సంపూర్ణత్వం సిద్ధించదు" అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయిన అఖిలభారత మహిళాసభ ఇరువదియవ సమావేశానికి తాము పంపిన సందేశంలో తెల్పారు.

ఈ మహాసమావేశానికై ప్రత్యేకంగా, తేనాంపేట మైదానంలో పెద్ద పందిరి నిర్మింపబడింది. త్రివర్ణ పతాకాల్తో పందిరిని, ఉపన్యాసవేదికనూ అలంకరించారు. సమావేశానికి దాదాపు ఏడెనిమిది వేల మంది హాజరయినారు.

ఉపన్యాసవేదికపైన శ్రీమతులు అమృతకౌర్, కౌలీఖాన్, మార్గరెట్ కజిన్స్, కమలాదేవి, మితిలాంగ్, ముత్తు లక్ష్మిరెడ్డి, అమ్ముస్వామినాథన్; ఇండోనీషియన్, సిరియన్, ఫ్రాంస్, స్వీడన్, బర్మా, పాండిచేరి, అమెరికా ప్రతినిధులు : శ్రీయుతులు అర్చిబాల్డ్‌సై, వెంకటరామశాస్త్రి, డా॥ లక్ష్మణస్వామి ముదలియార్, డా॥ కజిన్స్ రామకృష్ణంరాజు, భక్తవత్సలం, గోపాలరెడ్డి, డా॥ కృష్ణారావు మొదలైనవారు కూర్చున్నారు. సమావేశానికి శ్రీయుతులు లీలావతిముంషి, లీలామణినాయుడు, రంగమ్మ ఓబులరెడ్డి, అమ్మన్నరాజా, భాటియాసతి—ఇంకనూ అనేకులు వచ్చారు.

శ్రీమతి యం. యస్. సుబ్బలక్ష్మి ప్రార్థనగీతాలు పాడినతరువాత, శ్రీమతి ధనవంతి రామారావు—గత సంవత్సరం మహిళాసభాధ్యక్షురాలు—తమ అధ్యక్షపదవిని శ్రీమతి అనసూయభాయి కాళేకు అప్పగించుచూ, అఖిలభారత మహిళా సభవారి గత సంవత్సరపు కార్యక్రమము చాలా విజయవంతంగా నడిచినందుకు తమకు గర్వంగా ఉన్నదన్నారు. పురుషులతో పాటు స్త్రీలు కూడా జాతీయ కార్యక్రమాల్లో పాల్గొనకపోతే, దేశం వెనకపడిపోవుతుంది. ప్రపంచంలో ఉన్నతస్థానం సంపాదించుకొన్న భారతదేశానికి ఇది సహింపరాని బాధ అవుతుంది. అందుకని గత సంవత్సరం స్త్రీలు చాలా ముందంజ వేశారు. వైద్యసంఘాలద్వారా అఖిలభారత మహిళాసభ సభ్యులు, గ్రామాల్లో ఉండే స్త్రీలను కూడా కలుసుకోగలిగారు. మహిళాసభ శాఖలు పెరిగిపోతున్నాయి. పైగా ఐక్యరాజ్యసమితిలోని సాంఘిక ఆర్థిక సంఘపు సలహాసంఘంలో, అఖిలభారత మహిళాసభ ప్రతినిధికూడా తీసికొనబడింది. అంతర్జాతీయ ప్రతిపత్తి ఉంటేనేగాని, ఇలాంటి గౌరవం లభించదు, అని రామారావుసతిగా రనిరి. తరువాత, ఈ సంవత్సరపు అధ్యక్షురాలుగా ఎన్నిక అయిన శ్రీమతి అనసూయాబాయి కాళేను సభికులకు ఎరుకపరుస్తూ, మధ్యరాష్ట్రంలో అఖిలభారత మహిళాసభ శాఖలను నిర్మించుటకు శ్రీమతి అనసూయాబాయి కార్యదీక్షయే కారణమన్నారు. 1937 సంవత్సరంలో శ్రీమతి కాళే, మధ్యరాష్ట్ర శాసనసభకు డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకోబడింది. అన్నింటికంటే ఆమె చేసినమహత్కార్యం కార్యం చిమూర్, అష్టీకేసు సందర్భంలో 1942 లో చిమూర్, అష్టిగ్రామాలకు సంబంధించిన 29 మందికి ప్రభుత్వంవారు ఉరిశిక్ష విధించారు. అప్పుడు శ్రీమతి అనసూయాబాయి జోక్యం పుచ్చుకొని, వారి తరఫున పనిచేసి, చివరకు వారిని విడుదల చేయించగలిగారు. ఆదేదీక్షతో, ఉత్సాహముతో అఖిల భారత మహిళాసభను కూడా శ్రీమతి కాళే నడుపగలదని శ్రీమతి రామారావుగారు ఆశించింది. మహిళోద్యమ విజయానికి, మొట్టమొదటి రోజుల్లో కష్టించిన శ్రీమతి మార్గరెట్ కజిన్స్‌ను గూర్చి మాట్లాడుతూ, శ్రీమతి రామారావు "కజిన్స్ సతి, మహిళాసభకు మాతృదేవి. ఆమె చల్లని దీవెనలు, మొక్కలై, పెరిగి, నేడు ఫలాల్ని ఇవ్వటం ఆమె ఆనందంతో చూడగలుగుతోంది" అన్నది. తరువాత శ్రీమతి కాళేను, రామారావు సతి, అధ్యక్షపీఠమును స్వీకరింపవలెనని ప్రతిపాదించారు.

డా॥ ముత్తులక్ష్మిరెడ్డి ప్రతిపాదనను బలపరిచారు.

కరతాళ ధ్వనులమధ్య శ్రీమతి అనసూయాబాయి కాళే అధ్యక్షపీఠాన్ని స్వీకరించారు. శ్రీమతి రామారావు, వారిని పుష్పమాలాలంకృతుల్ని చేశారు.

తరువాత శ్రీమతి ఊర్మిళా మెహతా మహాసభకు చేరిన సందేశాల్ని చదివారు. పండిత నెహ్రూ, సరోజినీ నాయుడు, రాజాజీ, మాంట్‌బాటెన్ సతి, బి. జి. ఖేర్, లండన్ లిరేజాన్ గ్రూప్, అంతర్జాతీయ మహిళా సమితి వారు ఇంకనూ అనేకదేశాల మహిళాసంస్థలు సందేశాల్ని పంపారు.

ఇందులో రాజాజీ పంపిన సందేశం చాలా చమత్కారంగా ఉంది. పురుషులు ఈ మధ్యకాలంలో చేస్తున్న తప్పులనన్నిటిని, స్త్రీలు సరిదిద్దాలని రాజాజీ తన సందేశంలో తెల్పారు. సభికులందరూ ఇది విని ఘొల్లున నవ్వారు.

ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి అంబుజమ్మాల్ తనకు ఇంగ్లీషులో మాట్లాడటం ఇష్టంలేదు కాబట్టి తమిళంలోనే మాట్లాడుతామన్నారు. ముందుగా హిందీలో నాలుగుస్వాగతవాక్యాలు చెప్పి, ఆపైన తమిళంలోనే ఆహ్వానాన్ని జరిపారు.

శ్రీమతి ఊర్మిళా మెహతా గత సంవత్సరపు నివేదికను చదివారు. గత సంవత్సరం మహిళాసభ శాఖలు 42 నుంచి 45 వరకు పెరిగినవి. సభ్యురాండ్ర సంఖ్య కూడా 30 వేలనుంచి, 35 వేలదాకా హెచ్చింది.

బెంగాల్‌లోనూ, పరికొన్ని చోటులోనూ, శరణార్థులశిబిరాలు నెలకొలుపబడ్డాయి, అని ఊర్మిళా మెహతా తెలిపింది.

తరువాత విదేశ ప్రతినిధులు, తాము తెచ్చిన శుభసందేశాల్ని వినిపించారు. బ్రిటిష్ లియోజాన్ గ్రూప్ తరఫున మిసెస్ మెక్లీన్; ఇండోనీషియా స్త్రీల ప్రతినిధులు శ్రీయుతులు సునార్జో మంగుక్‌పుస్పో, సులియాంటి సుకోంటో; సిలన్ మహిళా ప్రతినిధి మిసెస్ పెర్నాండజ్, పాండిచేరీ ప్రతినిధి పాల్‌శాం—ఇంకనూ స్వీడన్, ఫ్రాంస్, చైనా, అమెరికా, ప్రపంచ వై. డబ్లియు. సి. ఎ. అధ్యక్షురాలు తమ సందేశాలను తెలిపారు.

ఆపైన కరతాళధ్వనులమధ్య శ్రీమతి అనసూయాబాయి కాళే చిన్న ఉపన్యాసం చింది (ఈఉపన్యాసం నిన్నటి పత్రికలో ప్రకటించబడింది—సంపా॥)

అధ్యక్షోపన్యాసానంతరం, రాజకుమారి అమృతకౌర్ ప్రసంగిస్తూ, పండిత నెహ్రూ పంపించిన సందేశం తన హృదయంలో నాటుకుపోయిందన్నారు. "నెహ్రూ పండితుడు పేర్కొన్న పంచశీలా స్వరాష్ట్రము. మనమందరం పూనుకొని, భారతదేశానికి పట్టిన ఈకళంకాన్ని కడిగివేద్దాం. మానవులకు తప్పుచేయటం ఎలా సహజమో, తప్పును సరిదిద్దుకొనటం కూడా అంతే. రాజగోపాలాచారిగారు పురుషులు చేసిన తప్పును స్త్రీలు సరిదిద్దాలని సందేశంలో చెప్పారు. ఈ విషాద సంఘటనల్లో మాతప్పు ఏమాత్రం లేదని మేము అనుకోటంలేదు. ఈ తప్పులో మేమూ భాగస్వాములమే. శ్రీమతి సరోజినీనాయుడు, పంపిన సందేశం స్త్రీలకు అత్యుత్కృష్టమైన ప్రోత్సాహాంఇస్తోంది. మనకు ఇలాంటి మహావ్యక్తులు ఉండగా, ఉత్తరదేశంలో జరుగుచున్న చర్యలను చూచి, నిస్పృహపడనక్కరలేదు. సైనిక నిపుణ, ఆయుధాలు అనే మాటలు మనకు వద్దు. విశ్వాసము, పవిత్రతమాత్రమేమనకు అత్యుత్తమరక్షణను ఇవ్వగలుగుతాయి. సీత ఏ ఆయుధాలతో రావణాసురుణ్ణి ధైర్యంగా ఎదిరించగలిగిందో, మనకూ అట్టి ధైర్యమే అనుసరణీయం. భారతదేశం, ప్రపంచానికి మార్గగామిగా ఉండదల్చుకుంటే మహాత్ముడు బోధించుచున్న సేవాతత్పరత, త్యాగము మాత్రమే మనకు శరణ్యం అని శ్రీమతి అమృతకౌర్ చెప్పారు. శ్రీ టి. ఆర్. వెంకటరామశాస్త్రి మాట్లాడుచూ "ఈ రోజున, పురుషులతో సహా స్త్రీలు కూడా ప్రతిపనిలో పాల్గొనవలసిలేదు అని ఎవ్వరూ అనరు. పశ్చిమబెంగాల్ గవర్నర్ పంపిన సందేశం నాకొక అమెరికన్ సామెతను జ్ఞప్తికి తెస్తోంది. ఆ సామెత: "క్రియలు పురుషులు; మాటలుస్త్రీలు," అని. (నవ్వు) కాని మీరు తల్చుకుంటే ఈ సామెతను తల్లక్రిందులు చేయగలరు. చరిత్రలో సంకోచ, వ్యాకోచయుగాలంటూ ఉన్నాయి, ఒకప్పుడు స్త్రీలు కూడా, పురుషులతో సమానహక్కుల్ని అనుభవించినట్లు మనపురాణాలు చెప్తున్నాయి. కాని ఇంతలో ఏదో ఉపద్రవంవచ్చి, సంకోచయుగం ప్రారంభమయింది. దాంతో పరిస్థితి చెడిపోయింది - స్థానుత్వం, నిరాశ, సంకుచితత్వంప్రారంభమయినాయి. అది ప్రస్తుతం మారిపోయి వ్యాకోచయుగం ఆరంభమయింది. పురాణాలే గనక మీ ఆదర్శాలకు, అభిప్రాయాలకు మార్గదర్శకములు కాగలుగుతే, మీకు మీ కార్యక్రమాల్లో విజయం లభిస్తుంది. సంఘంలో ప్రస్తుతం, వైజ్ఞానికంగా అనేక అంతస్థులు ఏర్పడ్డాయి. వాటినన్నింటిని తొలగించటం అత్యవసరం. మీరు ఇంతవరకూ చేసినపని, ముందుచేయాల్సిన పనికి పోల్చిచూస్తే, మీరు ఇంతవరకూ చేసినది ఏమీ లేదనే చెప్పాల్సి వస్తోంది. క్షమ, ధైర్యం, త్యాగం, స్త్రీల సొమ్ము. మనం గొప్ప ఆదర్శాలకి వారసులం. దాన్ని జ్ఞప్తిలో ఉంచుకొని ముందడుగు వెయ్యండి" అని శాస్త్రిగారు పన్యసించారు.

డా॥ లక్ష్మణస్వామి ముదలియార్‌గారు ప్రసంగిస్తూ ఇంతమంది స్త్రీల ముందు మాట్లాడబోతే తనకు శిరోవిరికితనం పట్టుకుందన్నారు. తాము ఒక పెద్దసంస్థ తరఫున మాట్లాడుతున్నామని ముదలియార్‌గారు చెప్పుచూ, తమకు తమ వృత్తిద్వారా స్త్రీలనుగురించి బాగా తెలుసునన్నారు. "జీవితంలో "అటాఇటా" అనే సందిగ్ధావస్థ వచ్చిన తరుణంలోకూడా, బాధను కప్పిపుచ్చుకొని, నా దగ్గరకు స్త్రీలు వస్తారు ఆ మాతృదేవతల గంభీరత నాకు తెలుసు. ఒక వ్యక్తియొక్క బలహీనతలు న్యాయవాదికి తెలుస్తాయి; మంచిగుణాలు పురోహితుడికి తెలుస్తాయి; అసలు ఆ వ్యక్తియొక్క సహజస్వరూపం వైద్యుడికి తెలుస్తుంది" అని ఒక సామెత చెప్తోంది. ఆ సామెతప్రకారం నాకు స్త్రీల ప్రకృతి బాగా విదితమైవుంది. మద్రాసు విశ్వవిద్యాలయంలో అన్నిశాఖల్లోనూ స్త్రీలున్నారు. ఒక్కపుడు వైద్యశాస్త్ర శాఖలోనే లేరు (నవ్వు) పరువులంటే మీ అందరికీ ప్రేమకాబట్టి, త్వరగా డాక్టరు కూడా చేరండి. (నవ్వు) మేము మొదటి నుంచీ స్త్రీలను, వారు కోరిన శాఖల్లో చేర్చుకుంటూనే ఉన్నాం. సాహసంకంటే సమాధానపర్చటమే ఉత్తమం! (నవ్వు) ప్రస్తుతం ఈ రాష్ట్రంలో 14 స్త్రీలకాలేజీలు ఉన్నాయి. ప్రతి లక్ష ప్రజలకు ఒక స్త్రీలకాలేజీ ఉండాలనే నా ఆశ. మీకు ఎలాటి విద్యావిధానం కావాలో తేల్చుకోండి. నేను, "పరుషం బభారం ఎక్కువగా పురుషుడేభరించాలి" అని నమ్మే ఛాందసుణ్ణి. అయినా స్త్రీకి కూడా విజ్ఞానం అవసరం. అందుకనే మా విశ్వవిద్యాలయంలో, నర్సింగ్, సంగీతం, డొమెస్టిక్ సైన్సెస్—ప్రారంభించాం. యువతీ యువకుల్నందర్నీ, ముందుకు నడపాల్సిన బాధ్యత మీది. మీ బాధ్యత గుర్తించుకొని—ఇంకనుంచి ఏ పరాయి ప్రభుత్వాన్నీ నిందించటానికి వీలులేదు కాబట్టి—మన దేశంలో విద్యాలయాలలోకి రావటానికి ఇష్టంలేని స్త్రీలవిషయం బాగా ఆలోచించి, జరిగినదానికి కించపడకుండా, భవిష్యత్తుపైన ఆశలతో ముందుకు నడవండి" అని డా॥ ముదలియార్‌గారన్నారు.

తరువాత డా॥ కజిన్స్, శ్రీమతి కజిన్స్ కానె వెంటనే గదగు ఆగారు ఉపసంహరించుకోవలసిందిగా కోరవలసినదని.

(3) డిశెన్టింగల ప్రొఫెసర్ల విద్యార్థి కాంగ్రెసు సంఘాలవారు తల్లిదండ్రుల సంఘాలను ఏర్పరచి, తద్వారా అధికారులవద్దకు రాయబారాలుపంపి కాంతియుత పరిష్కారానికి యత్నించి, సర్వయత్నాలు విఫలమైనచో సమ్మె పోరాటాన్ని ప్రారంభించవలసినదిగాను, ముందుగా రాష్ట్రసంఘ సలహాలను తీసుకోవలసినదిగా అన్ని సంఘాలవారిని ఆదేశించవలసినది.

(4) జనవరి మొదటివారంలో ప్రభుత్వము వద్దకు విద్యార్థుల కష్టనిష్ఠూరం విషయమై రాయబారము పోవుటకొక ఉపసంఘం నియమించవలసినది. (1) సత్యనారాయణ (2) ఎ. ఎస్. ఆర్. కృష్ణ, (3) శ్రీనివాసరెడ్డి.

(5) ఫిబ్రవరి 15 లోగా అన్ని జిల్లా మహాసభలు జరువవలసినదిగా కోరడమైనది.

(6) వడపోత లేని ధానములే కుండా విద్యార్థుల న్యాయమైన కోర్కెలను మన్నించిన కొన్ని విద్యాలయాధికారులను అభినందించవలసినది.

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసు

బెజవాడ, డిసెంబరు 28: కృష్ణాజిల్లా విద్యార్థికాంగ్రెసు కార్యవర్గసమావేశంలో యీ క్రింది తీర్మానములు చేయబడెను.

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసు మహాసభ నందిగామలో జరపవలెను. కృ॥ జి॥ వి॥ కాంగ్రెసు అధ్వర్యమున సేవాదళం ఏర్పాటు చేయవలెననియు తత్సంబంధమైన ఏర్పాట్లుచేయుటకు ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణగారికి అధికారమివ్వడమైనది. స్కూళ్లలో డిటెన్షను పద్ధతిని రద్దుపరచవలెనని విద్యాశాఖామంత్రి అవినాశిలింగంచెట్టిగారిని కోరుటకు తీర్మానించడమైనది.

డిటెన్షను విధానం రద్దుకొరకై రాయబారం

బెజవాడ, డిశంబరు 28: ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు ప్రచారక కార్యదర్శి శ్రీయుత శాన్నకృష్ణగారు యీ క్రింది రీతిగా ప్రకటించుచున్నారు.

డిటెన్షను పద్ధతిని రద్దుచేయువిషయమై చర్చించుటకు ఆంధ్రా యూనివర్శిటీ వారు ఒక కమిటీని నియమించుట సంతోషకరము. వీరు కాలేజీ విద్యార్థుల విషయమై ఆలోచించెదరు. హైస్కూలు విద్యార్థులు డిటెన్షను పద్ధతిని రద్దుచేయు విషయమై మద్రాసు విద్యాశాఖామంత్రి యింతవరకు ఒక నిర్ణయానికి రాలేదు. విద్యార్థులను వత్తిడికు పంపకుండా డిటెయిన్ చేయవచ్చునని డైరెక్టరు ఆఫ్ పబ్లికు ఇన్స్ట్రక్షనువారు తమకు తాలీదులు వచ్చినవని హైస్కూళ్ల హెడ్మాస్టరులు చెప్పుచున్నారు. గీర్జాలు జరిగినట్లయితే ఈ విషయమై విద్యార్థిలోకం పోరాటానికి సిద్ధంగా ఉంది. దీనికి ముందుగా మద్రాసు విద్యాశాఖామంత్రి అవినాశిలింగంచెట్టిగారిచేత అన్నిజిల్లాలనుండి ఆంధ్రవిద్యార్థుల రాయబారమొకటి జనవరి మొదటివారంలో పోవలెనని నిశ్చయించితిమి. అట్టి రాయబారములో చేరదలచెడివారుతమపేర్లను శాన్నకృష్ణ, కొత్తపేట, బెజవాడ అనే చిరునామాకు పంపవలెను.

ఒంగోలు పౌరుల జిల్లాబందు

ఒంగోలు, డిసెంబరు 25 : నిన్న సాయంత్రం శ్రీ ఉప్పలపాటి సుబ్రహ్మణ్యంపంతులుగారి అధ్యక్షతను ఒంగోలు పవర్ కన్సూమర్స్ లేటుచేయర్సు సంఘ నిర్వాహకవర్గము సమావేశమై యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించిరి

ఒంగోలు ఎలెక్ట్రిక్ కంపెనీవారు పూర్తిగా పీఠిదీపములు నిలుపుదలచేయుటవలనను, లేటుచేయర్సు, పౌరులు నానాబాధలు పడుచున్నందునను, ఒంగోలు పురపాలకవర్గమువారు పైకంపెనీవారితో కాంట్రాక్టు ఏర్పడిన పున్నయొడల దానిని వెంటనే రద్దుపరచి, మరియొక విధంగా పీఠిదీపములు అమర్చవలెననియు, విద్యుత్ సరఫరా సాయంత్రం 3 గం॥లనుండి రాత్రి 1 గం॥ వరకు కంటే లేకపోయినప్పటికీ, అదిగూడ మితిలేని అడ్డంకులతోకూడుకొని సరాసరి రోజుకు మూడుగంటలుకంటె లేనందున, ప్రభుత్వంవారు ఒంగోలు ఎలెక్ట్రిక్ కంపెనీకి అనుమతి యిచ్చిన నాటికి 40 వంతు సర్చార్జిని వెంటనే రద్దుపరచవలెననియు, ఒంగోలు ఎలెక్ట్రిక్ కంపెనీవారి విషయములు వివరంగా ప్రభుత్వంవారికివిన్నవించుటకు, ఆరుగురు సభ్యులతో గల ఒక సంఘమును పంపుటకును, యీ తీర్మానముల ప్రభుత్వంవారికిని, తదధికారులకును పంపుటకును నిశ్చయించిరి

సాముదాయకజరిమానా వాపస్

చీరాల, డిసెంబరు 27: స్థానిక స్టేటాసిద్దారు శ్రీ కె. వి. రెడ్డిగారు యీ నెల 9 వ తేదీ నుండి, 1942 ఆగస్టు విప్లవము సందర్భములో చీరాల, పేరాలలో వసూలు చేయబడిన సాముదాయక జరిమానాలను రూపాయకు 14 అ. వంతున వాపస్ చేయుచుండిరి. ఇప్పటికి సుమారు 2100 మందికి వాపస్ యిచ్చిరి. (స్వ వి)

గుడివాడపట్టణ ముస్లింలీగురద్దు

గుడివాడ, డిసెంబరు 25: ఈ పట్టణ ముస్లింలీగ్ కార్యవర్గసభ్యులు అబ్దుల్ ఖాదర్ సాహెబ్, ఎం. జడ్. అన్సారీ సాహెబ్, ఇబ్రాహింబేగ్ సాహెబ్, గాలిబ్‌ఖాన్ సాహెబ్‌గార్లు మొన్న సమావేశమై పట్టణముస్లింలీగును రద్దుచేయవలెననీ, లీగ్ నిధిని ఒక గ్రంథాలయము ఏర్పాటు చేయుటకు ఉపయోగించవలెననీ తీర్మానించిరి (స్వ, వి)

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు

కార్యవర్గ తీర్మానములు

డిసెంబరు 27, 28 తేదీలలో బెజవాడలోని రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశము శ్రీ సుంకర సత్యనారాయణగారి అధ్యక్షతను యీ క్రింది తీర్మానములు చేయబడెను.

(1) డిసెంబరు 12 తేదీ వాల్తేరులో సమావేశమైన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎకడమిక్ కౌన్సిలువారు సెలక్షను పరీక్షలను రద్దుజేస్తూ తీర్మానించి నందులకు సభ్యులను, ఉపాధ్యక్షులను అభినందించుచు తీర్మానించడమైనది. మద్రాసు ప్రభుత్వముకూడ వెనువెంటనే పడపోత విధానమును రద్దుజేయ వలసినదిగా కోరడమైనది.

(2) విద్యార్థులపట్ల పమ్మె సందర్భంలో వహించవలసిన వైఖరిని గూర్చి మద్రాసు ప్రభుత్వము నవంబరు 18 తేదీని హోలేసులు జారీచేసిన ఆగడు విద్యార్థుల పౌరసత్వ హక్కులకే భంగకరమనియు బడులునూట్లాడుతూ, ఆసు 20 ఏళ్ల క్రిందట మహిళా సభాధ్యక్షురాలికి ఏమిచేసినదీ అతి చమత్కారంగా వివరీకరించారు. "అప్పుడు, నాభార్య, కమలాదేవి ఏవేవో చేస్తూ ఉండేవాళ్లు. నన్ను నూలు రాట్నం కైప్ చేయమని ఆదేశించేది శ్రీమతి కజిన్స్. వేళ్లు పుళ్లు పడేదాకా కైప్ చేశాను. (నవ్వు) ఆరోజులలో, ఆ విధ ఎక్కడెక్కడికో, నన్ను ఏ కాంతంగా ఆనందింపమని, ప్రయాణాలు చేసేది (నవ్వు) రామారావుపతి, పురుషులతోపాటు స్త్రీలు కూడా నడుస్తారు అన్నది. అలాఎందుకు? స్త్రీతోపాటే పురుషులువస్తారు. పైగా, మిసెస్ కజిన్స్, ఈ మహాసభకు 'నాత్యదేవి' అన్నారు. అయితే నేనేంకావాలి? (నవ్వు) నేను తండ్రినా? (నవ్వు) బహుశా అత్తగారిననుకుందాం (నవ్వు.) ఈ మహాసభ ఇంత అభివృద్ధిలోకి రావటం మాయిద్దరికీ మహానందంగా ఉన్నది" అని డా॥ కజిన్స్ అన్నారు.

శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ హిందీలో మాట్లాడుచూ, ఆహ్వానసంఘ సభ్యురాండ్రకు తమధన్యవాదాల్ని అర్పించారు. "ఈ రోజుల్లో కొందరు అమాంతంనాయకులు అవుతున్నారు. పత్రికల్లో చిత్రింపబడినవారల్లా నాయకులే. శ్రీమతి రామారావు అలాంటివారుకారు. శ్రీమతి అనసూయాబాయి కాళే గొప్ప దేశసేవిక. ఆమె నాయకత్వంక్రింద, మనం పురోగమించుదాం" అని శ్రీమతి కమలాదేవి అన్నారు.

'జనగణమన'తో నిన్నటి కార్యక్రమం ముగిసింది.

ప్రొడ్యూసర్లు భరణీ పిక్చర్స్, మద్రాసు 17
పూరా పిక్చర్స్ వారి విడుదల

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
చందాచేయబడిన మూలధనము	రు.	72,00,000
అడిగి చెల్లించిన మూలధనము	రు	53,00,000
రిజర్వు ఫండు	రు.	62,00,000

ఈ బ్యాంకుయొక్క హెడ్ ఆఫీసులోను, బ్రాంచీలలోను, రు. 100, అంతకు పై బడిన మొత్తములు ఫిక్సెడ్ డిపాజిట్లుగా, యీ క్రింది వడ్డీరేట్లకు తీసికొనబడును.

1 సంవత్సరము:- సాలుకు 1 కి 2¼%
2 సంవత్సరములు:-సాలుకు 1 కి 2½%

(బోర్డువారి అనుమతిని)

ఎన్. గోపాలయ్యర్, కార్యదర్శి.

వెల్లింగ్టన్

(మద్రాసు)

వారు 1948 సం॥ మంతటను తమ అభిమానులకు స్నేహితులకు ఆనందము ఐశ్వర్యము కలుగుగాక యని కోరుచున్నారు.

మిమ్మలను భగవంతుడు ఆశీర్వదించుగాక

1-1-1948 నుండి మా థియేటరులో టాకీస్తో సహా మార్చబడిన రేట్లు

రు 0-4-9; 0-7-6; 0-10-0; 0-15-0;
ధ 1-4-0; 1-14-0; 2-11-0 లు.

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి

మా ఔషధరాజము లే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, రోగ్యతాపత్రములు ఉచితము!

రెడ్డి & కో., ★ H. O. గోపాలపురం (వయా) నిడదవోలు. తూ. గోదావరిజిల్లా
(రిజిస్టర్డ్)

బ్రాంచ్ ఆఫీసులు
బెజవాడ ★ నాల్గోట ★ గుంటూరు ★ గుడివాడ
గాంధినగరము R S మస్లిపట్నం 1560 కింగ్సువే
నెల్లూరు ★ జలీల్ పేట్
కాపువీధి. సోగక్ పూరి

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras

ఆం. రా. హిందుస్తానీ మహాసభ

ప్రకాశంగారి అధ్యక్షతను సమావేశం

చిత్తూరు, డిసెంబరు 27: ఆంధ్రరాష్ట్ర హిందూస్తానీ మహాసభ శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగెను. శ్రీ వెంటూరి సత్యనారాయణగారు జాతీయపతాక నెగురవేశి. ఆంధ్రరాష్ట్రములో హిందూస్తానీ భాష ప్రచారము మొదలగు విషయములను గురించి ఉత్సవ సభాధ్యక్షులు శ్రీ ఎం. అనంతశయనయ్యంగారు ఉపన్యసించిరి. ప్రముఖులుపంపిన సందేశములు చదువబడెను. మహాసభను ప్రారంభించుచు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారిట్లు ఉపన్యసించిరి.

"మనదేశం స్వతంత్రమైనది. ఇంతవరకు ప్రభుత్వ కార్యకలాపములన్నియు ఇంగ్లీషుభాషలో జరుగుచున్నవి. ఇకముందు ఇంగ్లీషుభాష స్థానమును హిందూస్తానీ భాష పొందును. కాబట్టి మనదేశములోని స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలందరు హిందూస్తానీభాష నేర్చుకోవలెను. హిందూస్తానీ మన జాతీయభాష. ఆంధ్రదేశములో అనకాపల్లిలో ఒకటి, యిక్కడ ఒకటి మొత్తం రెండు హిందూస్తానీ విశారద విద్యాలయములు నడుపబడుచుండుటము దావహం. హిందూస్తానీ నేర్చుకొనవలెనుగదా అని మాతృభాషను విస్మరింపగూడదు. మాతృభాష మరి గూడ ముఖ్యస్థానమివ్వవలెను. మాతృభాషకు, రాష్ట్రభాష అయిన హిందూస్తానీకి పాఠశాలలో ముఖ్యస్థానము కలుగగలదని నమ్ముచున్నాను."

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు గాంధిగారి హిందీప్రచారోద్యమమును గురించి విపులంగా చెప్పిరి. వారు యింకా యిట్లు ఉపన్యసించిరి.

హిందీ భాషను నేర్చుకొనుటలో ఆంధ్రప్రజలు దక్షిణభారతములోని యితర ప్రజలతో తీసికొరని చెప్పుచున్నారు. ప్రస్తుతం ఆంధ్రదేశములో హిందీభాషను, చదువను, వ్రాయను నేర్చినవారు రెండు లక్షలకు పైగా ఉన్నారు. ఈ వంతస్సం దాదాపు 9 వేలమంది విద్యార్థులు హిందూస్తానీ పరీక్షలకు కూర్చున్నారు. ఆంధ్రదేశంలో 700 మంది హిందీ ప్రచారకులున్నారు. స్వతంత్రభారతదేశంలో హిందీభాషను ప్రతిపౌరుడు విధిగా నేర్చుకొనవలెను. ఇంకొక ఐదుసంవత్సరములలో హిందీప్రత్యేకస్థానమాక్రమించును. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ముఖ్యంగా హిందూస్తానీ భాష నేర్పించవలెను.

సిమ్లాలో మౌలానాఆజాద్ వైస్రాయితో ఉర్దూలో సంభాషణలు జరిగినప్పుడే మన దేశమునకు యదార్థముగా స్వాతంత్ర్యమువచ్చింది. ఇండియా పౌరుడుగా ఆజాద్ తన మాతృభాషలోనే ఇంగ్లండు పౌరునితో సంభాషణలు జరిపెను. విద్యామంత్రి అయిన తర్వాతగూడ ఆజాద్ తన మాతృభాషలోనే ఉపన్యాసములు యిచ్చుచుండెను. ఉత్తరహిందూస్తానములో జరగుచున్న మతకలహములను, హత్యలనుగురించి ప్రజలు అధైర్యపడరాదు. కాలక్రమేణా పరిస్థితులు చక్కబడగలవు. యీ సంఘటనలన్నీ యుగసంధి పరిణామమే.

ప్రస్తుత మద్రాసుమంత్రివర్గము క్రియావాచా, బ్రిటిషువారి అడుగుజాడలలో నడచుచున్నది. ప్రజల సౌకర్యంనిమిత్తం, నేను అధికారములోనుండెగా, గ్రామసంఘములను, సహకారసంఘములను ఏర్పాటుచేసితిని. కాని ప్రస్తుత మంత్రివర్గము యీ సంఘములను రద్దుచేసింది అడ్వయిజరీ ప్రభుత్వమువారి మాదిరిగానే ప్రస్తుతమంత్రివర్గము పరిపాలన చేయుచున్నది. ప్రజాన్యాతిక్రమైన యీ చర్యలు చాలకాలము నిలువవని నాకు తెలుసు."

పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు వర్కర్సు కమిటీ

బెజవాడ, డిసెంబరు 25: పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు వర్కర్సు కమిటీ సమావేశము యీనెల 21 తేదినీ బెజవాడలో లోకలు కోఆపరేటివు యూనియను ఆఫీసు మేడమీద మరుపిల్లచిట్టిగారి అధ్యక్షతను జరిగెను. కార్యనిర్వాహకవర్గసభ్యులు ఎన్నుకోబడిరి. మరుపిల్ల చిట్టిగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనడమైనది. ఉపాధ్యక్షుడుగా అంగలూడి వెంకట్రామయ్యగారును, ప్రధాన కార్యదర్శిగా బండి తిరుపతయ్యగారును ఎన్నుకోబడిరి. గత వారం యీజిల్లాలో సంభవించిన తుపాను ఫలితంగా రైతులకు విపరీత నష్టము కలిగింది. పంటల నష్టమును పరిశీలన చేయించుటకుగాను తుపాను బాధితులకు పూర్తి హాయము చేయుటకునూ ప్రభుత్వమువారిని కోరడమైంది.

ఎజెంటు పోలీసులపై బాంబు ప్రయోగం

ఇద్దరికి తీవ్రమైన గాయాలు

హైదరాబాద్, డిసెం. 28: సూర్యాపేటజిల్లాలో మునగాలగ్రామసమీపంలో సంస్థానమునకు సంబంధించిన 5 మంది పోలీసులపై గత శుక్రవారం రాత్రి ఒక బాంబు విసరబడెననీ, తత్ఫలితంగా ఇద్దరు పోలీసులకు తీవ్రమైన గాయములు తగిలినవనీ ఒక ప్రకటన తెలియజేయుచున్నది. మునగాలగ్రామము, నిజాం సంస్థానభాగమునే చుట్టబడిన, యూనియన్ గ్రామము సూర్యాపేటజిల్లాలో కొన్ని ప్రాంతములు కమ్యూనిస్టుప్రాబల్యమున్న ప్రాంతములు.

అరోజునే చెన్నరాష్ట్ర హోంశాఖ మంత్రి సుబ్బరాయన్‌గారు మునగాల గ్రామసమీపంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించిరి. ఆ బహిరంగసభలో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు ఉన్నారు. తమ ఆశయమును సిద్ధింపజేసుకొనుటకు అహింసావిధానమును అవలంబించవలసినదని సుబ్బరాయన్‌గారు హితోపదేశము చేసిరి. కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు తమ తమ పార్టీ నినాదములు చేసిరి. తత్ఫలితంగా అభిప్రాయభేదములు ఉత్పన్నమయ్యెను. ఒక పార్టీ సభ్యులు సభనుండి బయటకు వెళ్ళిపోయిరి.

మున్షీ నియామకం: ఎన్. సి. సరసింహాచార్యగారి హర్షం

బొంబాయి, డిసెంబరు 27: అఖిలభారత భాషాప్రయుక్త రాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సి. సరసింహాచార్యగారిట్లు ప్రకటించుచుండిరి.

హైదరాబాదులో ఇండియా ప్రభుత్వ ఏజెంటు జనరల్‌గా శ్రీ కె. ఎం. మున్షీగారు నియమింపబడుటముదావహం. ఈవిషయం హైదరాబాద్ సంస్థాన చరిత్రలో అత్యధిక ప్రాధాన్యత వహించుతుంది. శ్రీ మున్షీగారు తనప్రతిభావిశేషాలతో, అతినైపుణ్యంగా సంస్థాన ప్రజలహక్కులను రక్షించగల సమర్థులు. సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన ఏర్పాటు జరుగగల ప్రతిభావంతులు. మున్షీగారు బొంబాయి హోంశాఖమంత్రులలో ఒకరు ప్రస్తుత కష్టపరిస్థితులలో మున్షీగారిని హైదరాబాద్‌లో ఏజెంటు జనరల్‌గా నియమించినందులకు ఇండియా ప్రభుత్వము వారు సర్దార్ వల్లభాయ్‌పటేల్ గారు ప్రశంసనీయులు. వారు ఏజెంట్ జనరల్‌గా ఉన్న కాలములో హైదరాబాద్ సంస్థాన పరిస్థితులు తృప్తికరముగా పరిష్కరింపబడగలవని నమ్ముచున్నాను.

సభలు-సమావేశములు

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యకర్త సమావేశము జనవరి 7వ తేదీన నెల్లూరు జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యాలయములో జరుగును.

విశాఖపట్నంజిల్లా రాజకీయబాధితుల మహాసభ జనవరి 20వ తేదీనుండి విజినిగిరిలో జరుగును. అరోజునుండి జిల్లా కిసాన్, చేనేత, హరిజన, విద్యార్థి కాంగ్రెస్‌ల మహాసభలు కూడ జరుగును.

నెల్లూరుజిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ జనవరి 4న నెల్లూరులో జరుగును.

యస్. జి. ఓలపై ప్రతీకార చర్య

పోలవరం, డిసెంబరు 29: తూ॥ గోదావరిజిల్లా పోలవరమునందు పౌరజన బహిరంగసభ జరుపబడెను. సమ్మెచేసి యుండిన యస్. జి. ఓల యెడల గవర్నమెంటు ప్రతీకారచర్యలను జరుపుట అక్రమమని గర్హించును కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన నిబంధనలనే వారికి వర్తింపజేయవలెనని తీర్మానము చేయబడెనని సభకు ప్రసిడెంటయిన రాజారావుగారు వ్రాయుచున్నారు.

మార్కాపురం

మార్కాపురం, డిసెంబరు 27: నిన్నటి సాయంకాలము స్థానిక డిప్యూటి కలెక్టరు శ్రీ బి. అప్పాసామిశెట్టిగారధ్యక్షతను ఈ పుర జాతీయజెండా మైదానమున బహిరంగసభ జరుపబడెను. అందు అధ్యక్షులు శ్రీ పాలుట్ల బిశ్వేశ్వరరావు, పురపాలక సంఘాధ్యక్షులు ప్రస్తుత కంట్రోలు రద్దు విధానమును తెలిపి 28వ తేదీనుండి బహిరంగముగా వ్యాపారము చేసుకోవచ్చుననియు రైతులు, ఉత్పత్తివారులు, వ్యాపారస్తులు ధర్మబద్ధముగా పరిస్థితులనుబట్టి సక్రమమైన ధరలకు ధాన్యము కొనుగోలు చేయుట విక్రయించుట జరుపవలసినదనియు, ప్రస్తుత నుములలోనుండు రేట్ల ప్రకారమైనాధాన్యమును ప్రజలకందిచేయవలసినదనియు కోరిరి.

తరువాత వ్యాపారస్తులు రైతులువారి అనుమానములనుగురించి ప్రశ్నించగా వారికి తగిన విధముగా సమాధానము నిచ్చిరి.

పొన్నూరులో సంచారకోరత

పొన్నూరు, డిసెంబరు, 28: తుమ్మపట్లములో 15 గోజులనుండి పనివారి దొరకటలేదు. ప్రజాసామాన్యము పంచదార దొరకక చాలయిబ్బంది పడుచున్నారు.

బెజవాడ రేడియో స్టేషన్

మరో ఆరుమాసాల్లో ఏర్పాటు కావచ్చు

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, డిసెంబరు 29: ఆంధ్రదేశములో రేడియోకేంద్రము నేర్పాటుచేయుటకుగాను ఆల్ ఇండియా రేడియోస్టేషనులు డెవలప్‌మెంటు ఆఫీసరుగారైన గోపాలనుగారు ఢిల్లీనుండి బెజవాడవచ్చిరి. ప్రాంతీయ రేడియో కేంద్రపు ప్రోగ్రాము డైరెక్టరుగారైన నూరినారాయణమూర్తిగారుకూడ వారి సహాయార్థము బెజవాడనువచ్చిరి.

గోపాలనుగారు బెజవాడ పరిసర ప్రాంతములను సందర్శించిరి. బెజవాడ కేంద్రములో ప్రస్తుతము అనగా 10-కి లోపాటు ట్రాన్సిస్టరు దినుసుతో అయ్యేవరకు ఒక కిలోపాటు ట్రాన్సిస్టరులను ప్రతిష్ఠించుటకేర్పాట్లు యేప్రిలు నెలారంభములో చేయుదురనియూ, యిది, రెండువందల మైళ్ల దూరమువరకు ప్రసారము చేయుటకు వీలుండును. పదికిలోవాట్ల ట్రాన్సిస్టరు వచ్చినతరువాత గన్నవరములో ట్రాన్సిస్టరు స్టేషనును నిర్మించెదరని తెలియుచున్నది. స్టూడియోలకేంద్రము బెజవాడ—బందరు రోడ్డుమీద రైల్వే అధికారుల బంగాళాలప్రక్కన నిర్మించెదరని తెలియుచున్నది. పెద్దమీనను వచ్చువరకు బెజవాడ మునిసిపలు ఛేర్మనుగారైన డా॥ తెన్నేటి చలపతిరావుగారు గవర్నరుపేటలో బిసెంటురోడ్డుమీద నున్న ప్రస్తుతము మునిసిపలు హైస్కూలున్న ఉప్పలూరివారి మేడను స్టూడియోను నిర్మించుట కిచ్చెదరని వాగ్దానముచేసిరి. బెజవాడలో గవర్నరుపేట చివరన, దోర్నకలబిషప్పు రోడ్డుమీదనున్న యూనియను క్లబ్బులో నేమను యింజనీరుకు నివాసముకొరకు యేర్పాటుచేయుదురని తెలియుచున్నది. బెజవాడ రేడియోకేంద్రము ఏప్రిలు నెలాఖరుకు ప్రారంభించెదరని రూఢిగా తెలియుచున్నది.

పెడిప్లాంటు వచ్చేవరకూ ఈ కేంద్రము నుండి నాలుగుజిల్లాలకుమాత్రమే ప్రసారము చేయబడును.

రాయలసీమ ఆర్థిక అభివృద్ధి

డెవలెప్‌మెంటు కమీషనరు పర్యటనము

ఆదోని, డిసెంబరు 26: రాయలసీమ కమిషనరు ఆర్థికాభివృద్ధి ఈనెల 24 వేది బుధవారంనాడు బళ్లారి, హుళేసపేట గ్రామాలుచూచి ఆలూరువచ్చారు. అక్కడ తోళ్లపరిశ్రమ కేంద్రాన్ని దర్శించారు. తోళ్లపెంపకము యంత్రసహాయమున సులభమగు పొదిగింపుట మొదలగువాటిని ఫార్మసీ మేనేజరుగారు వివరంగా చెప్పినారు.

అరుంధతీయ తోళ్లపరిశ్రమను, సహకార సంఘములను చూచిరి.

ఆలూరు తాలుకాలోని రోడ్లు భావులు ఎం. బి. షెడ్డు తయారుచేసే నిమిత్తమై నివేదికను పంపవలసిందిగా ఆదోని ఫిగ్గా డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. హనుమంతరావుగారికి తెలిపిరి.

ఆలూరునుండి ఎమ్మిగనూరు వెళ్లి అచ్చటచేనేత పారిశ్రామిక సంఘాన్ని చూచారు. అచ్చటిసంఘాల్లో తయారయ్యే దుప్పట్లు ట్విస్టెడ్ యారన్. (పురిదారము) రంగుల అద్దకము, పనితో చీరలు మడతపని (క్యాలెండరింగు) మున్నగు పరిశ్రమలను చూచి మిక్కిలి ఆశ్చర్యపడి దీని కంతటికిని కారణభూతులైన శ్రీ మాచాని సోమప్పగారి కృషిని కొనియాడిరి

పారిశ్రామికుల కాలనీలను దర్శించిరి. శ్రీసోమప్పగారు రాయలసీమలోని ప్రాజెక్టులు, కుముద్వతి, ఉత్తరపినాకిని, ప్రాజెక్టులనురించి విచారించిరి.

ప్రభుత్వమువారు కుముద్వతి ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతించారనియు, ఉత్తరపినాకిని, భైరవాని తిప్ప ప్రాజెక్టులను గురించి ప్రస్తుతం ఆలోచించుటలేదని తెలిపిరి.

నేటి ఉదయం ఆదోనికివచ్చి ఎలక్ట్రికల్ కంపెనీ రాయలసీమ టెక్స్‌టైల్ మిల్లు చూచిరి.

తరువాత ఆదోని జంపఖానాలపారిశ్రామిక సహకార సంఘమును, చేనేత సహకార వస్త్రాల సంఘాలను చూచిరి. ఆదోని కోఆపరేటివ్ సంఘంద్వారా నడపబడు వయోజన రాత్రిపాఠశాలకు ప్రారంభోత్సవము చేసిరి.

పాఠశాలలో ఉచితంగా తెలుగు, హిందీ భాషలను బోధించుటకు శ్రీ విద్వాన్ టి. సోమసుందరశాస్త్రిగారు, సోమయాజులుగారు ఏర్పరుచుట శ్రీ జగన్నాథంగారు సభికులకు తెలిపిరి.

అనంతరం 11 గంటలకు ఆదోని కరువెనగనూనె వ్యాపారస్తుల సంఘాన్ని దర్శించిరి. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. జి. తిమ్మయ్యగారు, చర్మకార శ్రీజలీల్ సుబ్బయ్యశెట్టిగారు శ్రీ ఎల్. మల్లేశప్పగారు మొదలగు [illegible] స్వాగతమిస్తూ సభ ప్రారంభించిరి. అచ్చట ఫ్యాక్టరీలకు అవసరమైన కొన్ని, రూపాయలు కావలసిన యీ నూనె పట్టాలను సరఫరా చేయవలసినదిగా కోరిరి. (స్వ. వి)

సుభాస్ చంద్రబోస్ శిలావిగ్రహ ప్రతిష్ఠాపన

పాలకొల్లు, డిశంబరు 24: నేడుదయం 10 గం॥లకు పాలకొల్లు సెంటారుసర్కస్ యూనియన్ వారిచే యేర్పాటుచేయబడిన శ్రీ నేతాజీ సుభాస్ చంద్రబోస్ శిలావిగ్రహ ప్రతిష్ఠ మెయిన్‌రోడ్డు సెంటరు వద్ద శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఎం. ఎల్. ఏ. గారిచే అతి వైభవముగా జరుపబడెను. సత్యనారాయణరాజుగారు నేతాజీ జీవితచరిత్రను సంగ్రహముగా చెప్పుచూ వారి ధైర్యసాహసములు, ఆజాద్ హింద్ ఫౌజు, స్థాపనలో వారుపడ్డ కష్టములు ప్రపంచచరిత్రలో నేతాజీ యొక్క పాత్రను గురించి విపులముగా మాట్లాడిరి. శ్రీ వంగారామమూర్తిగారి అభినందనములతో సభముగిసెను.

దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారికి సన్మానము

నెల్లూరు గీతాభక్త సంఘమువారు తమ సంఘ వార్షికోత్సవమును యీ నెల 24 తేదీ సాయంకాలము పురమందిరమున దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతను జరిగెను. ఎక్కువ సంఖ్యలో రాష్ట్రప్రముఖులు ఆది గీతానందస్వామి వారు గీతనుగూర్చి ముచ్చటించిరి. ఈ సంఘమువారు శ్రీ శర్మగారిని నూటపదహారులతో సత్కరించిరి. గీతా పోటీపరీక్షలలో ఉత్తీర్ణులైన బాలబాలికలకు బహుమానాలు పంచిపెట్టబడెను.

రాజోలు

రాజోలు, డిసెంబర్ 25: తూ॥ గోదావరిజిల్లా రాజోలు స్లీడరు సమస్థాన అసోసియేషను అయ్యగారి గోపాలరావు పంతులుగారి (తాత్కాలిక ప్రెసిడెంటుగారి) ఆధిపత్యమున జనరల్ బాడీ మీటింగు జరిగినది. ఈ అసోసియేషనుకు ప్రస్తుతము రూ. 289-10-9 నిల్వ ఉన్నదని ప్రెసిడెంటు రిపోర్టులో నివేదించెను. ఆర్టు ఆభరణాలోవున్న మంచినీళ్ళబావి పాడైనందున దానిని బాగుచేయించవలసినదిగా పి. డబ్లియు. డి. వారిని కోరుటకు తీర్మానింపబడెను.

మనసారచందిని

యిది, తెలుపు, ఎఱుపు, చుడుకుగల అందమైన కనుపువ్వాదులను అందించును. పీపా రు 2-4-0 అనుపానమునకు చందిని అత్తరు పీపా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. కె. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదవిహారం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

మీ అందరి ఆదరాభిమానములతో -

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్, బందరు

1947-వ సంవత్సరములో ఒకటిన్నర కోట్ల క్రొత్త వ్యాపారము చేయగలిగినది

నూతన సంవత్సరము

మీ ఎల్లరకూ

ఆనందైశ్వర్యములు కలుగుగాక యని కోరుచున్నాము.

మా అభిమానులకు కాతాదారులకు యావన్మందికి సంతోషప్రదమైన

నూతన సంవత్సరమున

హృదయపూర్వకమగు మా అభినందనములు.

ప్రకటించినది.

గవర్నమెంట్ ఆయిల్ ఫ్యాక్టరీ

కాలికట్.

పార్కులివర్ ఆయిల్ - అడామిన్.

తయారుచేయువారు.

ADS.

నూతన సంవత్సరము

మీకు

ఆయురారోగ్య ఐశ్వర్యములతో సర్వసుఖములనిచ్చుగాక

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

మచిలీపట్టణము.

నశ్యములో నాణ్యమైనది పట్టణనశ్యమే!
అందులో శ్రేష్ఠమైనది
అప్పాదురై నశ్యము!
45 సంవత్సరములుగ ప్రఖ్యాతి పొందిన నశ్యము.
ఏ. అప్పాదురై మొదలియార్ & సన్
నశ్యం వ్యాపారస్తులు, పోస్టుబాక్సు, నెం. 189.
55, ఆచారప్ప వీధి, — మద్రాసు 1.